విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 21 మార్చి 2025 8 పేజీలు

మృతుల కుటుంబాలకు
న్యాయం చేయండి

- ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలి
- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం
- క్షతగాత్రులకు రూ.2 లక్షలు
- జిల్లా కలెక్టర్‌కు వ్యవసాయ కార్మిక సంఘం వినతి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం శుద్దపల్లి-బుడంపాడు గ్రామాల మార్గ మధ్యంలో ఆటోని ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో మృతి చెందిన ముగ్గురు వ్యవసాయ మహిళా కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని -మిగతా 2 లో ...

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : శుక్రవారం సా॥ : 6:23
సహేరి : శనివారం ఉ॥ : 4:53

బాలికపై రేప్ కేసులో ఇద్దరి అరెస్టు

కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధరరావు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండలం వీరమనేని గూడెంలో జరిగిన మైనర్ బాలిక రేప్ కేసులో ఇద్దరిని అరెస్టు చేశామని కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు తెలిపారు. గన్నవరం పోలీస్‌స్టేషన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఎస్పీ గంగాధరరావు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన సాయంత్రం పాప తల్లిదండ్రులు బాలిక తప్పిపోయినట్లు ఆత్కూరు పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు చేశారని తెలిపారు. గన్నవరం డీఎస్పి చలసాని శ్రీనివాస రావు హనుమాన్‌జంక్షన్ సీఐ కెవివిఎన్ సత్యనారాయణ ఆత్కూర్ ఎస్ఐ చావా సురేష్ రంగంలోకి దిగి 8 బృందాలుగా గాలింపులు చర్యలు చేపట్టారని తెలిపారు. ఈనెల 17వ తేదీన తప్పిపోయిన బాలిక మాచవరం పోలీస్‌స్టేషన్‌కు ఒక ఆటో డ్రైవర్ తీసుకొచ్చినట్లు సమాచారం రాగా ఆత్కూర్ ఎస్ఐ, బాలిక తల్లిదండ్రులు -మిగతా 2 లో ...

మిర్చికి మద్దతు ధర ఇవ్వాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: క్వింటాలు మిర్చికి రూ. 21వేలు మద్దతు ధర ప్రకటించి నేరుగా కౌలు రైతుల నుంచే కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతు సంఘం పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షుడు కంచేటి పెద్దబ్బాయి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం సంఘం సీపీఐ బృందం ఆధ్వర్యంలో పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని పిసపాడు, ఎర్రబాలెం, 88 తాళ్లూరు, ఎర్రబాలెం గ్రామాలలో గురువారం పర్యటించి మిర్చి పొలాలను, కల్లాల్లోని మిర్చిని పరిశీలించి మిర్చి ధరల గురించి రైతులను, కౌలురైతులను -మిగతా 2 లో ...

మిషన్ వాత్సల్యతో శిశు క్షేమం

గ్రామ, వార్డుస్థాయి కమిటీలు క్రియాశీలం కావాలి
జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: నిస్సహాయ స్థితిలో ఉండి అవసరాలుగల చిన్నారుల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మిషన్ వాత్సల్యను లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఏర్పాటైన గ్రామ, వార్డుస్థాయి కమిటీలు క్రియాశీలం కావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో మిషన్ వాత్సల్య-శిశు సంక్షేమ, రక్షణ జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. మిషన్ వాత్సల్య లక్ష్యాలు, జిల్లాలో వాటి సాధనలో పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశు సంరక్షణ చట్టాలు, కుటుంబ ఆధారిత సంరక్షణకు ప్రోత్సాహం, సంస్థాగత మద్దతు, ఆర్థిక సహకారం, శిశు సంరక్షణ పథకాలు తదితరాల అనుసంధానంతో -మిగతా 2 లో ...

క్రీడలతో మానసికోల్లాసం

మంత్రి ఫరూక్

విశాలాంధ్ర-ఉయ్యూరు : క్రీడలతో మానసికోల్లాసం, శారీరిక ఆరోగ్యం లభిస్తుందని టెన్నిస్ వన్ డిగ్రీల గుండెకు బలాన్ని చేకూరుస్తాయని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఏజ్అండ్ ఎస్‌జి సిద్ధార్థ కళాశాలలో నూతనంగా నిర్మించిన టెన్నిస్ కోర్టును ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్నిస్ ఒక అద్భుతమైన ఏరోబిక్ వ్యాయామం, హృదయనాళ ఓర్పును మెరుగుపరచడంతో గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మధర్ థెరిస్సా మహిళా క్రీడా ప్రాంగణంను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడలలో మహిళలు పాల్గొనడం, వారి ప్రోత్సహించటం మనందరి కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కామినేని పట్టాభిరమయ, అర్జున్ అవార్డు గ్రహీత మైనేని, మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్, కన్వీనర్ తాతినేని శ్రీహరిరావు, ఎల్.కృష్ణ మోహనరావు, ప్రిన్సిపాల్ ఎం.శివనాధ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ జిజెపి వినయ్‌కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి ఉయ్యూరు ప్రముఖులు, కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతి, ప్రాధాన్యతపై నివేదిక ఇవ్వాలి

కలెక్టర్ డీకె. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లాకు సంబందించిన ప్రగతి, ప్రధాన సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించేందుకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు సంబందించిన సమాచారాన్ని సిద్ధం చేసి వెంటనే అందజేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ మందిరంలో కలెక్టర్ బాలాజీ, జేసీ గీతాంజలీ శర్మతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ల సమావేశంలో రాబోయే 3 నెలల్లో జిల్లా పంచాయతీ, మున్సిపల్, ఇరిగేషన్, డ్వామా, గ్రామీణ నీటిపారుదల విభాగం, -మిగతా 2 లో ...

డ్వాక్రా మహిళలకు రూ. కోటి టోకరా !

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ వైఎస్సాఆర్ కాలనీలోని డ్వాక్రా రుణాల పేరుతో సంఘం సభ్యులను సీవో రాజేష్, ఆర్‌పీ, రాణి కోటీ రూపాయలకు మోసం చేసినట్లు మహిళలు ఆరోపిస్తున్నారు. గురువారం వైఎస్సాఆర్ కాలనీకి చెందిన కొందరు మహిళలు విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ సీవో రాజేష్, ఆర్‌పీ,రాణిలు వైఎస్సాఆర్ కాలనీలోని సుమారు 10 మంది మహిళల వద్ద నుంచి టెక్ అవర్ గ్రూప్స్ పేరుతో పొదుపు రూపంలో రూ.2లక్షలు వసూలు చేశారన్నారు. ఒక్కొక్క మహిళ ధృవీకరణ పత్రాలను అనేక బ్యాంకుల్లో పెట్టి రుణాలు పొందారని అరోపించారు. రుణాలు వారే వాడుకోడవం జరుగుతోందన్నారు. మరి కొంత మందికి మహిళలకు వారి ధృవీకరణ పత్రాలతో రుణాలు పెట్టి రూ.5వేలు కమిషనన్ ఇచ్చి వారికి తెలియకుండా మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలా సుమారు రూ.కోటి రూపాయల వరకు మోసాలకు పాల్పడ్డారని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో సీఐ అందుబాటులో లేరని ఆ మహిళలు ఫిర్యాదు ఇవ్వకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన పోలీసులు ఆరా తీస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

మృతుల కుటుంబాలకు న్యాయం చేయండి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతూ ఈశ్వరరావు కోరారు. ప్రమాదంలో మరణించిన మహిళా కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, క్షతగ్రాతులకు రూ.2 లక్షలు మంజూరు చేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని ఆమె కార్యాలయంలో గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ పనులు లేక వ్యవసాయ కార్మికులు పొట్ట చేత పట్టుకుని ఇతర గ్రామాలకు పనుల నిమిత్తం గత ఫిబ్రవరి నెలలో ఆటోలో ప్రయాణిస్తుండగా తెల్లవారుజామున వీరు ప్రయాణిస్తున్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టిందని, ఈ ఘటనలో తోట సీతారామ, అల్లంశెట్టి అరుణ, కుర్ర నాంచారమ్మ అనే ముగ్గురు మహిళా కార్మికులు మృతి చెందటం జరిగిందని, పలువురు గాయాలపాలయ్యారని గుర్తుచేశారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరం రావు, అధ్యక్షులు తన్నీరు ప్రభుదాసు, నియోజకవర్గ కార్యదర్శి షేక్ గౌస్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణలు వారి కుటుంబాలను పరామర్శించడం జరిగిందన్నారు. ఏ గ్రామంలో వారికి ఆ గ్రామంలో పనులు కల్పించి వలసలను నివారించలేకపోవడంతో ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. వలసలను నివారించి సొంత గ్రామాలలో పనులు ప్రారంభించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. తద్వారా కొంతవరకు ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రంకొండ సత్యానందం, ఖమ్మంపాటి దేవుని దయ తదితరులు పాల్గొన్నారు.

బాలికపై రేప్ కేసులో ఇద్దరి అరెస్టు

అక్కడికి వెళ్లి బాలికను ఆమె తల్లిదండ్రులను ఇంటికి తీసుకువెళ్లారు వెళ్లారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా కృష్ణాజిల్లా అడిషనల్ ఎస్పీ వీవీ నాయుడు ఇద్దరిని అరెస్టు చేశారని తెలిపారు. మిగిలిన వారి గురించి గాలింపులు చేస్తున్నామని తెలిపారు. ముద్దాయి బాణావత్తుల లక్ష్మణ జితేంద్రనాయక్ (25), పగడాల హర్షవర్ధన్ (25) అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ గంగాధరరావు, ఏఎస్పీ వి.వి నాయుడు, హనుమాన్‌జంక్షన్ సీఐ కెవిఎన్ సత్యనారాయణ, ఆత్కూరు ఎస్ఐ సురేష్‌ని సిబ్బందిని ఏలూరు రేంజ్ ఐజి జి వి జి అశోక్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ శివ ప్రసాద్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మిర్చికి మద్దతు ధర ఇవ్వాలి

అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఒక ఎకరంలో మిర్చి పంట పండించడానికి రూ.2,52,500 పైన అవుతుందని, ఎకరానికి రూ.50వేలు ముందస్తుగా కౌలు చెల్లించాలని రైతులు వాపోయారు. ఎకరానికి 20 క్వింటాలు రావాల్సి ఉండగా కేవలం 12 క్వింటాలలోపే దిగుబడి వస్తుందన్నారు. వచ్చిన పంటకు కూడా నాణ్యత లేదని కళ్ళాల్లో ఉన్న క్వింటా మిర్చిని రూ. 9 వేల నుంచి రూ.10వేలకు మించి అడగడం లేదన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భైరపట్నం రామకృష్ణ, నియోజవర్గ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ క్వింటాలు మిర్చి పండించడానికి రూ. 21వేలు పైగా ఖర్చు అవుతుందని, కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర రూ.11,781 ప్రకటించడం దుర్మార్గమన్నారు. మూడు నెలల నుంచి కాలయాపనతో చేస్తూ ఒక్క క్వింటాలు మిర్చిని కూడా కొనుగోలు చేయకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు 5 లక్షలు ఎకరాలపై మిర్చి పంట సాగు చేశారని దళారులు, వ్యాపారస్తులు ఎక్కడికక్కడే సిండికేట్‌గా మారి రైతాంగ కష్టార్జితాన్ని కాజేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కించడం సిగ్గుచేటున్నారు. పైగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాట్లాడుతూ మిర్చి రైతులను ఏదో మేలు చేయబోతున్నట్టు సమాజాన్ని మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికైనా మిర్చి రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే రైతులు దగ్గర నుంచి నేరుగా క్వింటాలు మిర్చికి రూ. 21వేలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి పండించే ప్రాంతాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తద్వారా రవాణా ఖర్చులు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాండు, కే నాగేశ్వరరావు, ఎస్.కె మస్తాన్‌వలి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి, ప్రాధాన్యతపై నివేదిక ఇవ్వాలి

వ్యవసాయ, మత్స్య, గృహ నిర్మాణం, విద్య, వైద్య, ఆరోగ్య తదితర శాఖలు నిర్వహించవలసిన ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళికలు సైతం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ కే. చంద్రశేఖర రావు, కె ఆర్ఆర్సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జెడ్పి డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, గ్రామీణ నీటిపారుదల విభాగం అధికారి నటరాజన్, రోడ్లు, భవనాలు ముఖ్య కార్యనిర్వహణ అధికారి లోకేష్, డిపిఓ జే. అరుణ, డీఈఓ పీవిజె రామారావు, డిఎస్ఓ వి. పార్వతి, హౌసింగ్ పీడి వెంకట్రావు, ఉద్యా శాఖ జిల్లా అధికారిని జ్యోతి, ఏపి ఎంపిడీ విజయలక్ష్మి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నగర ఆఫీస్ బ్యానర్ల సమావేశం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో నగర అధ్యక్షులు పసుపులేటి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పల్లా సూర్యరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ కన్స్ట్రక్షన్ రంగంలో వసూలు చేస్తున్న 1 శాతం సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ద్వారా సంక్షేమ పథకాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు,.60 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికునికి సంక్షేమ బోర్డు నుండి 6000 వృద్ధాప్య పెన్షన్ సౌకర్యం కల్పించాలని, గత ప్రభుత్వం దారి మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులను తిరిగి బోర్డుకు జమ చేయాలని, నిర్మాణ కార్మికులు తమ గుర్తింపు కోసం నమోదు చేసుకున్న వారికి 24 గంటల్లో గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని జి కోటేశ్వరావు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ములి సాంబశివరావు మాట్లాడుతూ ఇసుక మాఫియా రాజ్యమేలుతుండటంతో భవన నిర్మాణరంగం కుదైలైపోతుందని, ఫలితంగా నిర్మాణరంగంపై ఆధారపడిన 32 రకాల వృత్తిదారులు ఆధారపడి ఉన్నారని అందరికీ సరైన పనులు లేక జీవనోపాధి కోల్పోతుంది అన్నారు. జిల్లా యూనియన్ కార్యదర్శి సోనా రాజు, నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి సిహెచ్.వి. రమణ, సహాయ కార్యదర్శులు చీరల రామస్వామి, ఆర్. ప్రభుదాసు, ఎస్. సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్యతో శిశు క్షేమం

మిషన్ వాత్సల్య అమలుకు చర్యలు తీసుకుంటున్నామని.. ఈ క్రమంలో సర్పంచ్ కౌన్సిలర్ , కార్పొరేటర్ ఛైర్మన్‌గా గ్రామ, వార్డుస్థాయి కమిటీలు ఏర్పాటయ్యాయని, 15 రోజులకోసారి తప్పనిసరిగా సమావేశం కావాలని సూచించారు. డివిజన్ స్థాయిలో కమిటీలకు వర్క్‌షాప్‌లు నిర్వహించాలని బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, విద్యా సాధికారత, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)లో శిశు మద్దతు కార్యకలాపాలు, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలు తదితరాలపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయసేవల సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి కేవీ రామకృష్ణయ్య, డీసీపీ కేజీవీ సరిత, జెడ్పీ సీఈవో వై.కన్నమనాయుడు, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా శిశు సంరక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జి.మహేశ్వరరావు, ఏసీపీ కె.లతాకుమారి, సాంఘిక సంక్షేమ అధికారి కేఎస్ శిరోమణి, లేబర్ కమిషనర్ సీహెచ్ ఆశారాణి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. పద్మావతి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ టి.జ్యోతి, డీసీపీయూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రత

విశాలాంధ్ర-విజయవాడ: ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని,నిరంతరం పోలీసులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు తదితరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య(టీడీపీ), ఎం.వినోద్ కుమార్ (బీఎస్పీ), తరుణ్ కాకాని (బీజేపీ), వై.యేసుదాసు (ఐఎన్సీ), కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-చల్లపల్లి : సహోద్యోగి తనను అల్లరిపాలు చేస్తున్నాడనే మనస్తాపంతో చల్లపల్లికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ వరిగంజి నాగార్జున గురువారం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఇంట్లో ఎవరూలేని సమయంలో సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యాయత్నానికి దారితీసిన పరిస్థితులను తెలియచేస్తూ పురుగుమందు తాగి వీడియోను స్నేహితులకు పంపాడు. హుటాహుటిన వారు చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తాగిన మందు కక్కించి మెరుగైన వైద్యచికిత్సల కోసం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి రిఫర్చేశారు. మచిలీపట్నంలో అత్యవసర విభాగంలో వైద్యచికిత్సలు అందిస్తున్నారు. పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఓ మహిళతో అక్రమసంబంధం అంటకట్టి సహోద్యోగి తనను అల్లరి చేస్తున్నాడనీ, తోటి ఉద్యోగుల వద్ద దుష్ప్రచారం చేస్తుండటంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సెల్ఫీ వీడియోలో తెలిపాడు. కుటుంబ సభ్యులు ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

పాస్టర్ల భృతి కోసం రూ.12.82 కోట్లు: మంత్రి ఫరూక్

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: క్రైస్తవ పాస్టర్లకు గౌరవ భృతి చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.12.82 కోట్లు విడుదల చేసిందని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు నెలకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున గౌరవ భృతి ఇస్తున్నట్లు వెల్లడించారు. గతేడాది మే నెల నుంచి పాస్టర్లకు గౌరవ భృతి చెల్లింపునకు ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేసిందని, ఇప్పటికే గత నెలలో ఇమామ్‌లు, మౌజాన్లకు 6 నెలల గౌరవ భృతి చెల్లింపు ప్రక్రియ పూర్తి చేసి రూ.45 కోట్లు చెల్లించామన్నారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన చర్యలు అమలు చేస్తున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు .

'డార్క్ డీల్స్'తో యువతలో మార్పు : మంత్రి వాసంశెట్టి సుభాశ్

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: డార్క్ డీల్స్ వంటి సినిమాల వల్ల యువతలో చైతన్యం పెరిగి డ్రగ్స్ బారిన పడకుండా ఉంటారని, ఈ చిత్రం యువతలో ఆలోచనలు రేకెత్తిసోందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ అన్నారు. విజయవాడలో సమీరా ఫిలిమ్స్ నిర్మించిన డార్క్ డీల్స్ చిత్రం ట్రైలర్‌ను మంత్రి వాసంశెట్టి సుభాశ్ చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. చిత్ర నిర్మాత కసునూరి మౌలాలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదన్నారు. హోంమంత్రి అనిత సారథ్యంలో ఈగల్ టీమ్ దూకుడుగా ముందుకెళుతోందని చెప్పారు. డ్రగ్స్ నియంత్రణలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని, ఫలితంగా నిరుద్యోగులు చెడు అలవాట్లకు బానిసలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతలో చైతన్య స్ఫూర్తి కలిగించే ఇలాంటి సినిమాలు ఇంకా రావాలని కోరుతూ... చిత్ర యూనిట్‌ను మంత్రి అభినందించారు. నిర్మాత కసునూరి మౌలాలి మాట్లాడుతూ యువత మత్తుకు బానిస అవుతున్నారన్నారు. డైరెక్టర్ కిరణ్, హీరోయిన్ తేజస్విని, ఇతర నటులు ఆశ, ఉమ, ఏడుకొండలు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ (యస్.టి.యస్.యల్)వారి సూచనలుమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, కృష్ణా జిల్లా, విజయవాడ సిటీ, అజిత్‌సింగ్ నగర్, డోర్.నెం.42-18-3 కాపురస్తులు జిటంగి వెంకటేశ్వరరావు గారి కుమారుడు గంగాధరరావు గారు ది.24-07-2019న విజయవాడ యస్.ఆర్.ఓ ద్వారా దఖలు దస్తావేజు నెం. 8701/2019గా జిటంగి సరస్వతి గారి వద్ద నుండి దఖలు పొంది ఆ తదాది సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్న ఆస్తి అని అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ పార్టీషన్ దస్తావేజు నెం.3793/2019 ది.27-03-2019 గల దస్తావేజు పోయిన దని, సదరు విషయమై విజయవాడ అర్బన్ పోలీసు వారికి ఫిర్యాదు చేసియున్నానని (మీ సేవా అప్లికేషన్ నెం. MLD012500 508881)దొరికినవారు తెచ్చిఇవ్వగలరని తెలుపుచూ నాక్లయింటును ఋణంకొరకు సంప్రదించి యున్నందున షెడ్యూలు దాఖలా ఆస్తిపై గాని, పోయిన దస్తావేజుపై గాని, ఎవరికైనా ఏవిధమైన అక్షేపణలు, కోర్టు జప్తులు, తనఖాలు ఇతర క్లయిములు వగైరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోగా ఈ క్రింద తెలిపిన అడ్రస్‌నకు వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియజేయగలరు. గడువులోగా ఎటువంటి క్లయిములు వగైరా రాని యెడల నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింటు ఋణం మంజూరు చేయుదురని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని, నా క్లయింటు హక్కులను గాని బైండ్ చేయజాలవు.

షెడ్యూలు:కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారువారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలోని విజయవాడ, రామలింగేశ్వరపేట, అయోధ్యనగర్‌లో గల ఆస్తికి విజయవాడ విలేజి పోర్షన్ తాలూకు ఆర్.యస్.నెం.109రు, మున్సిపల్ వార్డు నెం.51రు, పాత అసెస్మెంటు నెం.18662ఎ/77రు, దరిమిలా అసెస్మెంటు నెం.145306రు, న్యూ అసెస్మెంటు (సిడిఎంఎ-ఇఆర్‌పి నెం.)నెం.1073063978రు, డోర్.నెం.20-6-3/12రు, ప్రస్తుత డోర్ నెం.20-6-3/12ఎ దాఖలా చ.గ.75-77లు స్థలము అందలి యావద్విశిష్టములతో సాహకు **హద్దులు:తూర్పు:** జటంగి లింగయ్యగారు,జడల భవానిగార్ల తాలూకు ఆస్తి, అ.20లు,**దక్షిణం:**అ.30లు వెడల్పుగల మున్సిపల్ రోడ్డు, అ.34లు, **పడమర:**ప్లాటు నెం.57రు దాఖలా డీ.నరసింహరాజు గారి ఆస్తి, అ.20లు,**ఉత్తరం:**జటంగి లింగయ్య గారి తాలూక ఆస్తి, అ.34లు.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ప్లాట్ నెం. ఎఫ్.టి.హెచ్.3, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9441249798
విజయవాడ తేది: 20-03-2025

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: మండుతున్న వేసవిలో పాదచారులు దాహార్తిని తీర్చేందుకు మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సీపీఐ 5వ డివిజన్‌లో గురువారం తాడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో కీర్తిశేషులు తాడిశెట్టి పుల్లయ్య, ఒసూరి రాఘవుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాలు పాదచారులకు బాగా ఉపయోగంగా ఉన్నాయని, వీటికి తోడు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని మరిన్ని చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కొడాలి ఆనందరావు, 3వ డివిజన్ పార్టీ కార్యదర్శి కొండేటి శ్రీనివాసరావు, నగర మహిళా సమాఖ్య నాయకులు చాట్రగడ్డ అనిత, స్థానిక పార్టీ నాయకులు పి.వెంకన్న, బంగారు రంగారావు, కనకారావు, తాడిశెట్టి తంబి, తాడిశెట్టి సత్యనారాయణ, కె శ్రీనివాసరావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు దూరంగా ఉండాలి : సీఐ

విశాలాంధ్ర - గుడివాడ : ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది ఒక వ్యసనమని ఈ లాంటి బెట్టింగు వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయని 1టౌన్ సి.ఐ కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కృష్ణాజిల్లా ఎస్పి గంగాధర్‌రావు, గుడివాడ డిఎస్పి ధీరజ్‌వినీల్ ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీ నుండి జరిగే ఐపీఎల్ మ్యాచ్‌ల పట్ల యువత తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు.

కూచిపూడి నాట్య కళాపీఠం సందర్శించిన ఎస్ఐ

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్దేంద్ర యోగి కూచిపూడి నాట్య కళాపీఠాన్ని కూచిపూడి ఎస్ఐ కే నాగ విశ్వనాథ్ గురువారం సందర్శించారు. ఆ కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ కూచిపూడి నాట్య భామాకలాప సృష్టికర్త శ్రీ సిద్దేంద్ర యోగి, నాటి నేటి నిష్ణాతులైన కళాకారుల విశేషాలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్ పసుమర్తి హరినాథ శాస్త్రి (మృదంగం), శ్రీ బాలా త్రిపుర సుందరి గ్రంథాలయ పాలకులు వైవి ఫణికుమార్ పాల్గొన్నారు.

ఆటోస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : బాటసారులకు దప్పిక తీర్చడానికి వేసవికాలంలో ఏర్పాటు చేసిన చల్లటి మంచినీటి, మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుచేసి ఆటో డ్రైవర్స్ యూనియన్ చేస్తున్న సేవలు పలువురికి స్ఫూర్తిదాయకమని కూచిపూడి ఎస్సై కేవీఎన్ విశ్వనాథ్ పేర్కొన్నారు. కూచిపూడి లో బార్లపూడి రోడ్డు లోని (కృష్ణాపురం రూట్)శ్రీ సిద్దేంద్ర యోగి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించి బాటసారులకు చల్లటిమజ్జిగ అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త పిన్నమనేని గోపాలకృష్ణ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మీర్జా అమానత్ ఆలీ, కార్యదర్శి పాగోలుఅనిల్ కుమార్, చలివేంద్రం మజ్జిగ అందజేసిన ఆటో డ్రైవర్ తెల్లాకుల బాబురావు పాల్గొన్నారు.

యువత సమాజ సేవకు ముందు ఉండాలి

విశాలాంధ్ర-ఉయ్యూరు : యువత సమాజ సేవకు ఎల్లప్పుడూ ముందుండాలని సరిహద్దుల్లో సైనికులు లాగా దేశంలో యువత పనిచేయాలని విశ్రాంత పశుసంవర్ధక శాఖ అధికారి పివి రామకృష్ణ అన్నారు. స్థానిక మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని వెటర్నరీ హాస్పిటల్ లో యువత స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొత్త సంవత్సరం ఏడి రామకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొలసాని రవికుమార్, మహంకాళి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళలు మార్పు

విశాలాంధ్ర-పమిడిముక్కల: గుడివాడ విద్యుత్ సబ్ స్టేషన్ (220కెవి) పరిధిలో లైన్ల మరమ్మతులు కారణంగా పామర్రు,పమిడిముక్కల,మొవ్వ మండలాల పరిధిలో వ్యవసాయ పంపుసెట్లు (బోర్లు) కు కరెంటు సరఫరా ఈ నెల 21వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వ తేదీ వరకు ఉదయం 4గంటల నుంచి మధ్యాహ్నం 1గం, వరకు సరఫరా జరుగుతుందని ఆయా ప్రాంతాల రైతులు సహకరించాలని విద్యుత్ ఇ.ఇ.జి.గోవింద రావు తెలిపారు.

సహకార సంఘాల బలోపేతం లక్ష్యం : చంద్రశేఖరరెడ్డి

విశాలాంధ్ర-గుడివాడ : సహకార సంఘాల బలోపేతంతో అర్బన్ బ్యాంక్‌లు మరింత సేవలను అందించడం జరుగుతుందని సహకార సంఘాల జిల్లా అధికారి కె.చంద్రశేఖరరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ది గుడివాడ కో- అపరేటివ్ అర్బన్ బాంక్‌లో అంతర్జాతీయ సహకార 2025 సంవత్సరపు సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సహకార సంఘాల అధికారి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాల అభివృద్ధి, సంఘాల బలోపేతం, తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జిల్లా సహకార సంఘాల ఆడిట్ అధికారి పిఆర్‌వి రమణారెడ్డి, గుడివాడ విభాగ సహకార అధికారి, వి.వి ఫణికుమార్, బ్యాంక్ అఫిషల్ పి-ఐ-సి సిహెచ్ రవికుమార్, బ్యాంక్ సిఇఒ టిఎస్ఎస్ఆర్ చౌదరి, ఇతర సహకార సంఘాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ ఢీకొని గొర్రెలకాపరి మృతి

విశాలాంధ్ర-ఘంటసాల : బైక్ ఢీకొని గాయలపాలైన గొర్రెలకాపరి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఘంటసాలలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు వివరాల మేరకు ఘంటసాల రజక పేటకు చెందిన కొడాలి దేవిచంద్రరావు (29) గొర్రెల కాపరిగా పనిచేస్తున్నాడు. బుధవారం కూడా యధావిధిగా గొర్రెలను మేపడానికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వస్తుండగా దేవిచంద్రరావును ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో తల వెనుక భాగంలో తీవ్ర గాయమైంది. 108 సిబ్బంది కుటుంబ సభ్యులు సూచన మేరకు చలపల్లి ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తీసుకెళ్లాలని సూచించగా ఆసుపత్రికి వెళ్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుని దేవిచంద్రరావుకు భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుని భార్య పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

23న మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో, పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ విజయవాడ వారి సహకారంతో జె ఆర్ సి విద్యాసంస్థల వారి సౌజన్యంతో ఈనెల 23వ తేదీన జగ్గయ్యపేట పట్టణంలోని జె ఆర్ సి కాలేజ్ లో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరం నకు సంబంధించిన పోస్టర్ ను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు పేరూరి నరసింహారావు,జిల్లా అధ్యక్షులు యన్నకుల రాంబాబు, సెక్రెటరీ పెనుగొండ రామకృష్ణ , జిల్లా ట్రెజరర్ కంభంపాటి రవి కుమార్, జిల్లా కో ఆర్గనైజర్ పువ్వాడ పార్థసారథి, టౌన్ అధ్యక్షులు క్లరపాటి వెంకటేశ్వర్లు (కొండ), యూత్ అధ్యక్షులు చౌవట రమేష్,సెక్రెటరీ గోనుగుంట్ల ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

కొండలమ్మ హుండీ ఆదాయం
రూ.37,89,631

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను గురువారం ఉదయం మచిలీపట్నం రాబర్ట్ సన్ పేటలోని శ్రీ రంగనాయక స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.సత్యప్రసాద్‌బాబు సమక్షములో తెరచి లెక్కించారు. ఆలయ ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఉయ్యూరు, మచిలీపట్నం సేవ సమితి వారు, అలాగే దేవదాయ శాఖ అధికారులు, దేవస్థానం సిబ్బంది వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంకు సిబ్బంది సమక్షం లో ఆలయ మండపములో తెరచి లెక్కించగా 75 రోజులకు రూ.37,89,631 ఆదాయం వచ్చింది. శ్రీ కొండలమ్మ దేవస్థానానికి దత్తత దేవస్థానం అయిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో హుండీ తెరిచి లెక్కించగా రూ.68,965 వచ్చినవని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు తెలిపారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మన ఇల్లు మన గౌరవం పథకంలో భాగముగా, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందిజేసే రూ. 1,80,000 తో పాటు పిఎంఎవై 2.0 లో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులలో ఎస్టి విభాగము వారికి రూ. 75,000, మరియు ఎస్సి అండ్ బీసీ విభాగము వారికి 50000 రూపాయలు అదనంగా ఆర్థిక సాయం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నిర్ణయం తీసుకుందని గుడ్లవల్లేరు ఇన్చార్జి సహాయక ఇంజనీర్ ఆలపాటి సురేంద్ర తెలిపారు. అలాగే పిఎంఎవై 1.0 నందు కూడా లబ్ధిదారులు ఎవరైనా నిర్మాణం వెంటనే అనగా 30 రోజులలో చేసుకునే వారికి కూడా ప్రభుత్వం ఈ ఆర్థిక సాయం అందజేస్తుంది. ఈ పిఎంఎవై 1.0 లో భాగముగా గుడ్లవల్లేరు మండలంలోని ఇంజనీరింగ్ సహాయకులు అందరూ కూడా అడిషనల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ సర్వే నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రతి లబ్ధిదారులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.

ఎస్సీ సంక్షేమ సంఘం నేత మృతికి సంతాపం

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ) సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ సెక్రెటరీ జనరల్ డా॥ బళ్ల రామకృష్ణ మృతి షెడ్యూల్డ్ కులాలకు తీరని లోటని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డా॥ ఉప్పులేటి తారకప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షెడ్యూల్డ్ కులాల సంక్షేమం కోసం జీవితాంతం ఆయన కృషి చేశారని శ్లాఘించారు. రామకృష్ణ మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తారకప్రసాద్ తెలిపారు. టి.వెంకటేష్, యూవి నేతాజీ, మత్తే కోటేశ్వరరావు, కోట ప్రభాకర్ తదితరులు రామకృష్ణ మృతికి సంతాపం తెలిపారు.

దస్తావేజులు పోయినవి

నేను, చుక్కా తంబియార్ S/o.చుక్కా యల్లమంద. డో.నెం.14-267, 5వ లైన్, భగత్‌సింగ్ నగర్, యనమలకుదురు, కృష్ణా జిల్లా, ఆం.ప్ర., ఈ క్రింద తెలిపిన ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 592/1986 జిరాక్స్ నిమిత్తం 18.3.2025 తేదీన బండి పై మైలవరం వెళ్తుండగా మార్గ మధ్యంలో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ దిగువ నెంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరు.

8074 197 995, 703820 3456

ప్రకటన

నా క్లయింటు జగ్గయ్యపేట డోరు నెం. 12-127/1, ఆకుల వారి వీధి జగ్గయ్యపేట నివాసం ఉంటున్న పరిటాల సోమయ్య గారి కుమారుడు నరసయ్య తెలియజేయునది ఏమనగా నేను గత 25 సంవత్సరములుగా శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జగ్గయ్యపేట బ్రాంచినందు పని చేయుచున్నాను. పసుపులేటి వెంకటేశ్వర్లు, S/o. రంగయ్య గారు ది.15.2.2024 88002/07 అను చిట్టీ 20,00,000/- విలువ గల చిట్టీ లో చేరినారు. దానిని ది.17.6.2024న ఆ యొక్క చిట్టీని పాడినారు. చిట్టీకి హామీగా పెట్టుటకు ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 5302/2023 దస్తావేజు శిద్దిరెడ్డి శివ, S/o. వెంకట భవన్నారాయణ స్థలం, కొత్తపేట, సత్యవరం గ్రామం, పాయకరావు పేట మండలం, విశాఖపట్నం జిల్లా వారి స్థలం దస్తావేజు నాకు ఇచ్చినారు. దానిని లీగల్ ఓపీనియన్ కొరకు మా ఆఫీస్ నుంచి లాయరు గారి ఆఫీస్‌కు చూపించటానికి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. సదరు సేల్ డీడ్ 5302/2023 కనపడిన ఎడల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

రాయపూడి శ్రీనివాసరావు, B.Sc (Hons) B.L. అడ్వకేట్ - నోటరీ
జగ్గయ్యపేట - 521 175 ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. సెల్ : 9848412620
తేది: 20-3-2025

బీసెంట్ రోడ్డులో హాకర్ల కట్టడికి చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బీసెంట్ రోడ్డును ఆక్రమించుకుని వస్త్ర, ఫ్యాన్సీ, కిరాణా, ఫుట్వేర్ వ్యాపారస్తులకు ఇబ్బంది కలిగిస్తున్న హాకర్ల కట్టడికి చర్యలు తీసుకోవల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు గడ్డం బాల వెంకట రవికుమార్ తెలిపారు. బీసెంట్ రోడ్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, బీసెంట్ రోడ్ బిల్డింగ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, విజయవాడ టెక్స్టైల్స్ రెడీమేడ్ రిటైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిథులు గురువారం గాంధీనగర్‌లోని చాంబర్ అధ్యక్షులు రవిని కలిసి తమ వ్యాపారాలకు హాకర్లు కలిగిస్తున్న నష్టాన్ని వివరించి విజ్ఞాపన పత్రాన్ని ఆయనకు అందించారు. హాకర్ల వలన తమ వ్యాపారాలు పూర్తిగా దెబ్బ తిన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ బీసెంట్ రోడ్డులో షాపులకు అడ్డంగా ఉన్న హాకర్లను తొలగించి వ్యాపారం సజావుగా సాగేలా చర్యలు తీసుకోమని మరియు హాకర్లకు ప్రత్యామ్నాయం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ నాడార్స్ బి.శ్రీనివాసరావు, అడ్డగళ్ల అన్నపూర్ణ, బుద్దా రంగనాథ్, అద్దేపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరి హత్య కేసు దర్యాప్తు వేగవంతం చేయాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డలో డాక్టర్ కోట శ్రీహరి హత్య కేసు సమగ్ర దర్యాప్తు చేసి దోషులను పట్టుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. గురువారం అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య తరహాలోనే వైసీపీ ప్రభుత్వంలో 2020 నవంబర్ 27వ తేదీన అవనిగడ్డలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ కోట శ్రీహరిరావును దారుణంగా హత్య చేశారని తెలిపారు. ఆయన అప్పటి శాసన సభ్యుడు సింహాద్రి రమేష్ బాబుకు వ్యాపార భాగస్వామి కూడా అని తెలిపారు. డాక్టర్ శ్రీహరి ఇల్లు అటు ఎమ్మెల్యే ఇంటికి, డీఎస్పీ ఇంటికి సమీపంలో ఉంటుందన్నారు. కారణాలు ఏవో తెలియదు గానీ వైసీపీ ప్రభుత్వంలో ఆ కేసును దర్యాప్తు చేసిన పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా డాక్టర్ శ్రీహరి హత్య కేసు విచారణ జరపకపోవటం చాలా విచారకరం అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా సీబీసీఐడి విచారణ చేపట్టి శ్రీహరి హంతకులను పట్టుకుని నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇవ్వాలని కోరారు.

ఎస్సీ గ్రూపు ఎ రిజర్వేషన్ 2 శాతానికి పెంచాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బేడ బుడగ జంగం కులంను ఎస్సీ వర్గీకరణలో ఎ గ్రూపులో చేరుస్తూ క్యాబినెట్, అసెంబ్లీలో ఆమోదించి కేంద్రంలో జాతీయ కమిషన్ ద్వారా ఆర్డినెన్స్ తీసుకొచ్చి, న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ నారాయణ, రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ తెలిపారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వర్గీకరణ వలన ఎస్సీలోని 59 కులాలలకు అన్ని రంగాల్లో సమన్యాయం జరగాలన్నారు. తమను ఎ గ్రూపులో పెట్టి 1 శాతం కేటాయించారని దానిని 2 శాతం చేయాలని కోరారు. బేడ(బుడగ) జంగం లకు తహసిల్దార్ ద్వారా కుల దృవీకరణ ప్రతాలు అందజేయాలని కోరారు.రాష్ట్రంలో బేడ బుడగ జంగం కులమును షెడ్యూల్ కుల హోదా పునరుద్ధరించే ప్రక్రియ కేంద్రం ద్వారా వేగవంతం చేసి, న్యాయం చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తున్న వాటిని కేంద్రం ఆమోదించి తక్షణమే ఈ సంచార దళిత పీడిత,వర్గానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి దుర్గారావు ప్రదీప్ రెడ్డి,సంకుల సతీష్ కుమార్,శిరీషాల అంజి,తాటికొండ కొండన్న,తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నాట్య విద్యార్థుల ప్రదర్శన

విశాలాంధ్ర-కూచిపూడి : సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ సమక్షంలో గురువారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంకూచిపూడి శ్రీ సిద్దేంద్ర యోగి నాట్యకళా పీఠం విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పై ప్రదర్శించిన నాట్య ప్రదర్శన సీఎం, ఎమ్మెల్యేల ప్రశంసలు పొందారు. విజయవాడలోని ఏ-1కన్వెన్షన్ మందిరంలో ఆంధ్రప్రదేశ్లోని పలువురుప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. వీరిని సీఎంతో పాటు పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అభినందించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాగిత వెంకట్రావు

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు ప్రధాన సెంటర్లో మాజీ ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు 73వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆశీస్సులతో రాజకీయాలలో అడుగుపెట్టిన కాగిత వెంకట్రావు ఎమ్మెల్యేగా, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతిగా, నిరంతరం ప్రజాసేవలో గడిపి వారి జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారని నియోజవర్గ ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు సాగునీటి సమస్యలుండవు : కాగిత

విశాలాంధ్ర-పెదపారుపూడి : రైతులకు సాగునీటి సమస్యలు భవిష్యత్తులో ఉండవని పెదపారుపూడి సాగునీటి సంఘం అధ్యక్షుడు కాగిత లక్ష్మీనారాయణ గురువారం అన్నారు. రైతులు ఖరీఫ్‌లో ఎటువంటి సాగునీటి సమస్యలు లేకుండా పంట కాలువలలో పూడికతీత పనులు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. వెంట్రప్రగడ నుండి గుడివాడ వైపు వెళ్ళు సౌత్ ఛానల్ కాలువ వానపాముల, జమీదింటకుర్రు, పెదపారుపూడి, మీదగా బేతవోలు వరకు ప్రోక్లెయిన్ ద్వారా తీస్తున్న పూడికతీతను ఆయన పరిశీలించారు.

అందరికీ సమన్యాయం: రావెళ్ల

విశాలాంధ్ర-పెదపారుపూడి : అన్ని వర్గాల ప్రయోజనాలను కాపాడేలా రాజ్యాంగ స్ఫూర్తిని సాటేలా ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అందరికీ సమన్యాయం చేసిన చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు రావెళ్ల వరుణ కుమార్ గురువారం తెలిపారు.

భూముల రీసర్వే ప్రారంభోత్సవ ప్రదర్శన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలోని తాతకుంట్ల గ్రామంలో భూముల రీసర్వే ప్రారంభం సందర్భంగా గురువారం రెవిన్యూశాఖ ప్రదర్శన నిర్వహించింది. ఈ ప్రదర్శనను తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులంతా తమ భూములను పూర్తిస్థాయిలో రీసర్వే చేయించుకోవటంతో సాధ్యమైన మేర భూవివాదాలు పరిష్కరించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, రెవిన్యూ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిబాధితులకు నిత్యావసరాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం భట్లపెనుమర్రు దళితవాడలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇంటితోపాటు సర్వస్వం కోల్పోయిన చిలి రమేష్ భార్య చిలిరాణి కుటుంబానికి గురువారం మొవ్వ మండల రెడ్ క్రాస్ సొసైటీ, కృష్ణా జిల్లా హ్యూమానిటీ ఫస్ట్ ఇండియా(అహమ్మదీయ ముస్లిం కమ్యూనిటీ) వేర్వేరుగా ఉచితంగా నిత్యావసరాలను, వంట సామాగ్రిపంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ కే మస్తాన్, కూచిపూడి ఎస్ఐ కే నాగ విశ్వనాథ్ పాల్గొని బాధ్యత కుటుంబానికి పంపిణీ చేశారు. మొవ్వ మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షుడు కోనేరు మంజునాథ్, రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం పరిపాలనా ధికారి జొన్నలగడ్డ హనుమకుమార్, సొసైటీ సభ్యులు కే రామాంజనేయులు, మద్దాల కామేశ్వరరావు, గొర్రిపర్తి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అందించే రాయితీ రుణాలకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు తెలిపారు. బీసీ, ఓబీసీ, కమ్మ, కాపు, రెడ్డి, క్షత్రియ, బ్రాహ్మణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ల ద్వారా ఈ రుణాలు మంజూరు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 60 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన, రూ.81వేల లోపు వార్షికాదా యం ఉంటే అర్హులని వివరించారు. ఆసక్తి కలిగినవారు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో ఈనెల 22వ తేదీలోగా ఏపీఓబీఎంఎం ఎస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గారపాటి



విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం బార్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గారపాటి రవికుమార్ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎల్.వేణుబాబు, జనరల్ సెక్రటరీగా ఆర్. ప్రకాష్‌రావు, కోశాధికారిగా ఆర్. విమల్ కుమార్, జాయింట్ సెక్రటరీగా వి.వి.ఎల్.ఎన్. మూర్తి, రిప్రజెంటివ్‌గా ఎల్.భాగీరథి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా జీ.సీతారామయ్య, వీరందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి జి.ఎస్.ఆర్ మూర్తి తెలిపారు నూతన కమిటీ ఎన్నికల్లో ఎన్నికైన అభ్యర్థులకు సీనియర్ న్యాయవాదులు కె.వి.రమణ, ఏ. వెంకటేశ్వరరావు, జె.వెంకట్రావు, వై.ఆర్. శారద, ఎస్.టి.జి నీరజ, జి.ఎస్.ఆర్ మూర్తి, పి శ్రీనివాసరావు, చంద్రశేఖర్ రెడ్డి, అభినందనలు తెలిపారు.

నాణ్యతలేని మధ్యాహ్న భోజనం.. తల్లిదండ్రుల ఆగ్రహం

విశాలాంధ్ర-నందిగామ : నాణ్యతలేని మధ్యాహ్న భోజనం పిల్లలకు పెడుతున్న నేపథ్యంలో పిల్లలు ఎక్కడ అనారోగ్యం పాలవుతారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. నందిగామ మండలం లింగాలపాడు ఎంపీపీ హెచ్ డబ్ల్యూ స్కూల్‌లో గురువారం చోటుచేసుకుంది సేకరించిన సమాచారం మేరకు నందిగామ మండల పరిధిలోని లింగాలపాడు ఎంపీపీ హెచ్ డబ్ల్యూ స్కూల్ లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదంటూ తల్లిదండ్రులు వారి పిల్లలను వారి ఇండ్లకు తీసుకెళ్లే పరిస్థితి దాపురించింది దీనిపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి పిల్లలకు మంచి ఆహారం అందించేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. స్కూల్ డెవలప్మెంట్ కమిటీ (ఎస్ఎంసి)ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల నేపథ్యంలో మధ్యాహ్న భోజనాన్ని అప్పటికే అందిస్తున్న వ్యక్తిని తొలగించడం జరిగిందని తరువాత హైకోర్టు ఆదేశాలతో తనను విధుల్లో జాయిన్ చేసుకున్నామని అప్పటి నుండి మధ్యాహ్న భోజనం పాత వ్యక్తి అందిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై తల్లిదండ్రుల నుండి తమకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదని ఒకవేళ అటువంటిది జరిగితే ఉపేక్షించేది లేదని విద్యార్థిని విద్యార్థులకు మంచి ఆహారం అందించేందుకు ఎంతటి వారిపైనా చర్యలు తీసుకుంటామని ఆమె ఫోన్‌లో తెలిపారు.

సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర- దుర్గి: సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో శివప్రసాద్ సంబంధిత సిబ్బందికి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వేలు నమోదు పై సచివాలయ ఉద్యోగులతో సమావే శం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సర్వేల నమో దులో దుర్గి మండలం వెనుకబడి ఉందని, ప్రతిరోజూ ఫోన్లు, గుగుల్ మీట్ ద్వారా తెలియ జేస్తున్నామని, ప్రజలు ఇండ్ల వద్ద ఉన్న సమయంలో వెళ్ళి సర్వే లు పూర్తి చేయాలన్నారు. ప్రతినెల జరిగే పెన్షన్లు డివైజస్ లేకపోవడంతో పంపిణీ ఆలస్యం జరుగుతుందని, వచ్చే నెల పెన్షన్లు పంపిణీ వేగవంతం చేయాలని సూచించారు. పాత డివైజస్ లు కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. అనంతరం పంచాయితీల విస్తరణాధికారి సత్యప్రసాద్ మాట్లా డుతూ ఇంటి పన్నులు వసూలు వేగవంతం చేయాలని, వీధుల్లో చెత్త లేకుండా వెంటనే తొలిగించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈకార్యక్ర మంలో సచివాలయ ఉద్యోగులు, విఆర్వోలు పాల్గొన్నారు.

కేసానపల్లి గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి మంజూరు

విశాలాంధ్ర - దాచేపల్లి : గుంటూరు రైల్వే డివిజన్ లోని నడికుడి జంక్షన్ పరిధిలో మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు (ఆర్వోబీ) మం జూరయ్యాయి. వాటిలో దాచేపల్లి నుంచి కారంపూడి వెళ్ళే రోడ్డు మార్గంలో కేసానపల్లి వద్ద ఉన్న గేటు స్థానంలో (ఎల్ సీ నంబరు 81 వద్ద) ఆర్వోబీ మంజూరైంది. రెడ్డిగూడెం నుంచి సత్తెనపల్లి వెళ్ళే మార్గంలో వెన్నాదేవి, కంకణాలపల్లి మధ్య లో ఎల్ సీ నంబరు 40 వద్ద ఆర్వోబీ, సత్తెన పల్లి నుంచి అమరావతి వెళ్ళే రోడ్డు మార్గంలో పెదకూరపాడు మార్కెట్ యార్డ్ సమీపంలో ఎల్‌సీ నంబరు 27 వద్ద ఆర్వోబీలు మంజూరయ్యాయి. వీటికి సంబంధించిన గెజిట్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు నరసరావు పేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు ప్రకటించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కా రంలో భాగంగా ఈ మూడు ఆర్వోబీలను రైల్వే శాఖ మంజూరు చేసింది.

సాధనతోనే క్రీడల్లో ముందుకు

విశాలాంధ్ర-ఈపూరు : క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధనే ముఖ్యమని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళా శాలకు చెందిన క్రీడాకా రులు గుంటూరు సమీపంలోని చౌడవరం గ్రామం ఆర్‌విఆర్‌అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 18, 19వ తేదీల్లో జరిగిన అంతర్ కళా శాలల సాఫ్ట్‌బాల్ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు గురువారం తెలిపారు. సాఫ్ట్ బాల్ పోటీలలో మొత్తం తొమ్మిది జట్లు పాల్గొనగా 9 జట్లలో మంచి ప్రతిభ కనబ రిచి తమ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారని తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందిస్తా యన్నారు. ప్రథమ స్థానం సాధిం చిన తమ కళాశాల క్రీడాకారులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్ , సిహెచ్ అరవింద్, దాసు, వంశీ, చైతన్య అభినందించారు.

నూతన కౌలుచట్టాన్ని వెంటనే ఆమోదించాలి

విశాలాంధ్ర - దుగ్గిరాల : భూ యజమానులతో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చేలా రూపొందించిన కౌలు చట్టాన్ని వెంటనే ఆమోదించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మనం నాగమల్లేశ్వరరావు అన్నారు. గురువారం దుగ్గిరాల, పెనుమూలి, మోరంపూడి, పెరకలపూడి, పెద్దపాలెం, పెద్ద కొండూరు, గొడవర్రు, సచివాలయాల అధికారులకు వినతి పత్రం గత ప్రభుత్వము యజమానులు సంతకం చేస్తేనే కౌలు కార్డులు ఇవ్వాలని నిబంధనలు తొలగించి రాష్ట్ర ప్రభుత్వమే కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చేలా తీసుకొచ్చిన నూతన కౌలు రైతు చట్టం మూసాయి దాను ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఆమోదించాలని కోరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇచ్చిన భూ యజమానుల సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు ప్రభుత్వమే కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంట రుణాలు నష్టపరిహారం కౌలు రైతులకు ఇచ్చేలా కౌలు రైతులు సంతకాలు చేసి గ్రామ సచివాలయాలు అధికారులకు మెమోరాండం ద్వారా ముఖ్యమంత్రికి పంపించమని కోరడమైనది. ఈ కార్యక్రమములో సంఘం మండల అధ్యక్షులు అమ్మిరెడ్డి, దాసరివిజయలక్ష్మి, చంద్రశేఖర్, కుప్పవరం బుల్లయ్య, కొలకలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల పోరాట ఫలితమే ఇళ్ల స్థలాల సాధన

విశాలాంధ్ర - పెదకాకాని : పొన్నూరు నియోజకవర్గ సీపీఐ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు, పల్లెలలో మూడు సెంట్లు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ(బుజ్జి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, జీఓ విడుదల చేసిందన్నారు. ఆ జీఓ ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పెదకాకాని సెంటర్‌లో గల సీపీఐ కార్యాలయం వద్ద అర్జీలు రాసే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ పేదవాడి పక్షాన ఎర్ర జెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. ఆనాడు సీపీఐ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర రావు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా భూమిలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు రైతులకు సాగు భూములు పంచి పెట్టిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. నివేశన స్థలాలు అర్జీలు ఇచ్చేందుకు ఉదయం 8 గంటల నుంచి ప్రజలు బారులు తీరారు. వీరందరికీ సీపీఐ నాయకులు ఉచితంగా అర్జీలు రాశారు. ఈ అర్జీలు అన్నింటిని తహశీల్దార్ కార్యాలయంలో 21వ తేదీన అందిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ సీపీఐ కార్యదర్శి దేవిడ్ రాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, గుంటూరు నగర కార్యదర్శి రావుల అంజి బాబు, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు, జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి, కేతినేని అగస్టీన్, జంగాల చైతన్య, తన్నీరు ప్రభుదాస్, రామిశెట్టి శ్రీనివాస రావు, మోజేష్, దర్శి లింగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వాహనాలు నిలుపకుండా చర్యలు

- విశాలాంధ్ర వార్తకు స్పందించిన ఆర్టీసీ అధికారులు

విశాలాంధ్ర - వినుకొండ : ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ స్థలంగా మారిన వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ అని ప్రచురించిన విశాలాంధ్ర వార్తకు, వినుకొండ ఆర్టీసీ అధికారులు గురువారం స్పందించారు. ఉన్నతాధికారుల ఆక్షింతలతో, స్థానిక అధికా రులు ఉదయం నుండే బస్టాండ్ ఆవరణలో ఎక్కడ ప్రవేటు వాహనాలు నిలపకుండా చర్యలు చేపట్టారు. అప్పటికే బస్టాండ్ లో నిలిపి ఉంచిన నాలుగైదు ద్విచక్ర వాహనాల యజమానులకు పన్ను విధించి, రోడర్ తో వాహనాలను బస్టాండ్ వెలుపలకు తరలించారు. దీంతో బస్టాండ్ లోకి వచ్చి వెళ్లే బస్సులకి ఎటు వంటి అడ్డంకులు లేకుండా వీలు కల్పించారు. అలాగే బస్టాండ్ లోకి ప్రవేటు వాహ నాలు అనుమ తించకుండా రెండు ప్రధాన ద్వారాల వద్ద ఆర్టీసీ సెక్యూరిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్టీసీ అధికారి ఎస్టిఐ. జి. ధనమ్మ విశాలాంధ్రకు వివరించారు.

ఎంఎస్‌సి యోగ థెరపీలో ప్రసన్నకు గోల్డ్ మెడల్

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ సీనియర్ న్యాయవాది ఎం.వి అప్పారావు శ్రీలక్ష్మీ దంపతుల కుమార్తె దేవి ప్రసన్నకు ఎం.ఎస్.సి యోగ థెరపీలో గోల్డ్ మెడల్ సాధించినందుకు సెంట్రల్ యూనివర్సిటీ విద్య పీఠంలో 2023 - 2024 సంవత్సరానికి గురువారం తిరుపతిలో మహతి ఆడిటోరియంలో వైస్ ఛాన్సలర్ గొల్లపల్లి కృష్ణమూర్తి చేతుల మీదుగా అందుకున్నారు. పట్టణానికి చెందిన పలువురు ప్రసన్నకు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలుజేయాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుజేయాలని ఎంపిపి గద్దం బాల నాగమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశమునకు ఎండిఓ కె.మ్యాథ్యూబాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపిపి బాల నాగమ్మ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా అధికారులు చేయాలని ఆదేశించారు. ఎండిఓ కె.మ్యాథ్యూ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరికం నిర్మూలన కోసం పి4 సర్వే కార్యక్రమం చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ఎస్ సి, ఎస్ టి, బిసి, ఇబిసి, ఇబ్ల్యుఎస్ వర్గాల వారికి ఆయా కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో డి.బ్రహ్మేశ్వరరావు, ఇన్ ఛార్జ్ ఇవోపిఆర్డీ సతీష్, మండల వ్యవసాయ శాఖ అధికారికె.శివ లలిత, పంచాయతీ రాజ్ ఎఇ కె.హరనాథ్, హౌసింగ్ ఎఇ సురేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియంలో 'ప్రపంచ నవ్వుల దినోత్సవ వేడుకలు'

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో లాఫింగ్ క్లబ్ ఫౌండర్, ప్రెసిడెంట్ లాల్ వజీర్ ఆధ్వర్యంలో ప్రపంచ నవ్వుల దినోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా లాఫింగ్ క్లబ్ నిర్వాహకులు గంట కిషోరి, గాలి సంధ్య, లక్ష్మిలకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఘనంగా సన్మానించారు. అనంతరం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ షేక్ లాల్ వజీర్ గత 18 సంవత్సరాలుగా వేల మందికి హ్యూమర్ క్లబ్, లాఫింగ్ క్లబ్ ద్వారా ఆనందాన్ని..ఆరోగ్యాన్ని పంచుతున్నారన్నారు. అందరిని నవ్వించేలా చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని ప్రశంసించారు. మానవతా ప్రెసిడెంట్ కొమ్మలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంద రిని సంతోషపరచడానికి షేక్.లాల్‌వజీర్ అలుపెరుగని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. లాల్ వజీర్ మాట్లాడుతూ 2007 లో స్థాపించిన లాఫింగ్ క్లబ్ ద్వారా ఎంతో మందికి ఆరోగ్యం, ఆనందాన్ని పంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ పెద్ది శివరామ్ ప్రసాద్, డాక్టర్ పంచుమర్తి కల్పన, మానవత ఎగ్జిక్యూటివ్‌లు, డైరెక్టర్లు, లాఫింగ్ క్లబ్‌సభ్యులు, ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి విజ్ఞాన్ నిరులోత్సవ్-2కే25

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు రూరల్ మండలం పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 21నుంచి రెండు రోజుల పాటు జాతీయస్థాయి టెక్ ఒడిస్సీ, కల్చరల్ కాస్కేడ్, క్రియేటివ్ కాన్వస్, వర్డ్ సింఫనీ, బిజినెస్ పరేడ్, చిల్ థ్రిల్, స్పోర్ట్స్ ఫెస్ట్ జరుగుతున్నట్లు కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ముఖ్యఅతిథిగా హాజరై విజ్ఞాన్ నిరులోత్సవ్-2కే25కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక మాట్లాడుతూ మొదటి రోజు జరిగే ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎస్‌సీహెచ్‌ఈ(ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్) చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, గౌరవ అతిథిగా ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టెక్నికల్ టీమ్ లీడ్, విజ్ఞాన్ నిరుల పూర్వ విద్యార్థి నరేడ్ల లావణ్య హాజరవుతారని పేర్కొన్నారు. శనివారం జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ్ త్రిపాఠి, గౌరవ అతిథిగా యాంకర్, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు హాజరవుతారని తెలియజేసారు. ఫెస్ట్‌కు సుమారుగా 200 కళాశాలల నుంచి 15 వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొంటారని వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సాంస్కృతిక, క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్, ఎంబీఏ విద్యార్థులతో పాటు డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు కూడా ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. మొత్తం 45కు పైగా అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలి రెండు స్థానాల్లో నిలిచిన వారికి ఆకర్షణీయ నగదు బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీ సేవల విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ నియోజక వర్గం మీసేవలకు పూర్వ వైభవం తీసు కువచ్చిన నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నారా లోకేష్, జీవీ ఆంజనేయులు ధన్యవాదాలు తెలుపుతూ వినుకొండ పట్టణం లోని మీసేవ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం కొత్తపేట నందు గల మీసేవ కార్యాలయం లో నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు వల్లం శెట్టి విశ్వనాధ్ మాట్లాడుతూ. పది సంవత్సరాలుగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యాని గురైన మీ సేవలను నేటి ప్రభుత్వం ఇవ గళం యాత్రలో ఐటీ మంత్రి లోకేష్ బాబు ఇచ్చిన హామీకి కట్టుబడి ఇటీవల అసెంబ్లీలో తీర్మానించారు. మేమెంతో చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి మనసా వాచా కర్మణా రుణపడి ఉంటామని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐదు మండలాల మీసేవ నిర్వాహకులు శివకృష్ణ, మహేష్, సూరి, మణికంఠ, వెంకటరెడ్డి, నారాయణ, వల్లం శెట్టి విశ్వనాథ్ ,అంజి, రవి, మేడం మణికంఠ, చంద్రశేఖర్, సత్యనారాయణ, కిషోర్, తిరుపతయ్య, అంజి పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్‌కు బీరువా బహుకరణ

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక ఎన్.ఎస్.పి. కాలనీ లో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కి మానవ సేవ సమితి సభ్యులైన ఎస్. ఎస్. వి ఎంటర్ప్రైజెస్ ఓనర్ మస్తాన్, బీరువా అందించారు. ఈ కార్యక్రమంలో మానవ సేవ సమితి అధ్యక్షులు పి.వి. సురేష్ బాబు, డాక్టర్ పర్వీన్, డాక్టర్ సోమ నాయక్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.వి.సురేష్ బాబు మాట్లాడుతూ. శివశక్తి లీలాంజన్ ఫౌండేషన్ స్ఫూర్తితో సహోదయులు సహకారంతో ఆసుపత్రికి అవసరమైన వస్తువులను అందించామన్నారు. అందులో భాగంగా గురువారం బీరువా బహుకరించిన మస్తాన్‌కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తూన్న డాక్టర్స్ కి ఆస్పత్రి సిబ్బంది కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఐక్యూ సీజీఓ కోసం దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - గుంటూరు: యువ గేమర్లకు ఇది గోల్డెన్ చాన్స్ అని చెప్పవచ్చు. హై-పర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ 2025 సంవత్సరానికి తన చీఫ్ గేమింగ్ ఆఫీసర్ (సీజీఓ) కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మర్యా మాట్లాడుతూ యువ గేమర్లకు ఇది గొప్ప అవకాశం అన్నారు. ఈ అవకాశం పొందాలంటే గేమింగ్ పై అభిరుచి, 25 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఈ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ బాధ్యతలలో ప్రధానంగా ఐక్యూ కొత్త స్మార్ట్‌ఫోన్ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, బ్రాండ్ ఈస్పోర్ట్ వ్యూహాన్ని నడిపించడం, భారతదేశంలోని టాప్ ఈస్పోర్ట్స్ గేమర్లతో చురుకుగా వ్యవహరించడం ఉన్నాయన్నారు. ఈ రోల్ ద్వారా సీజీఓ ఐక్యూ తాజా ఉత్పత్తులకు యాక్సెస్ పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే ప్రముఖ గేమింగ్ ఈవెంట్లలో బ్రాండ్‌కు ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. ఐక్యూ తన సీజీఓకి రూ.10 లక్షలు అందిస్తుందని పేర్కొన్నారు. యువ గేమింగ్ అభిమానులు ఐక్యూ అధికారిక వెబ్‌సైట్ ఐక్యూ.కామ్ ద్వారా మార్చి 30, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

చంద్ర రాజేశ్వరరావు నగర్‌కు పట్టాలు ఇవ్వాలి

- సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర పరిధిలోని చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) నగర్‌కు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. సీఆర్ నగర్ బ్లాక్ కార్యదర్శుల సమావేశం గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వ హయాంలో ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు బాధ్యత తీసుకుని సీఆర్ నగర్‌కు పట్టాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కోరారు. సీపీఐ సాగించిన పోరాటాల ఫలితంగా విద్యుత్, రోడ్లు, కాలువలు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకోగలిగామని, అలాగే పల్స్ సర్వే నిర్వహించారని, ఓట్లు సాధించు కోగలిగామని తెలిపారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా సుమారు మూడు వేల మరుగుదొడ్లు నిర్మించుకోగలిగామని చెప్పారు. కానీ నగరపాలక సంస్థ గత పాలకవర్గం సీఆర్ నగర్ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని అన్నారు. మెయిన్ రోడ్డుకు సంబంధించి గత ఎంపీ గల్లా జయదేవ్ కాలంలోనే శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. మెయిన్‌రోడ్డు నిర్మాణం కార్యరూపం దాల్చలేదని చెప్పారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వెంటనే మెయిన్ రోడ్డు, సైడ్ రోడ్డు, కాలువలు నిర్మాణం పై దృష్టి పెట్టాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, నగరకమిటీ సభ్యులు దేవానాయక్, హుస్సేన్ బి, మౌలా లి, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై హర్షం

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : ఎస్సీ వర్గీకరణకు సంబందించి కేబినెట్ తీర్మానాన్ని శాసనసభలో ఆమోదింప చేయటం ఎస్సీ వర్గీకరణ పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధికి నిదర్శమని మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ అన్నారు. రాష్ట్ర శాసనసభ తీర్మానాన్ని జాతీయ ఎస్సీ కమిషన్‌కు నివేదించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసన సభలో ఆమోదం తెలిపినందుకు గురువారం స్థానిక లాడ్జి సెంటర్‌లోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం సీఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టి వర్గీకరణను చట్టం చేసే ప్రక్రియను వేగవంతం చేస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు చావలి బాలస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం ద్వారా ఎస్సీ ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జన సేవా సమితి నాయకులు అత్తోట జోసఫ్ కుమార్, కాకుమాను పున్నారావు, టొబాకో అప్పారావు, వరంగి సత్యరాజు, కట్టెపోగు ఉదయభాస్కర్, కొలకలూరి కోటేశ్వరరావు, పాటిబండ్ల బాలయ్య, బీజేపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దర్శనపు శ్రీనివాస్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పాలకాయల వెంకట్, నాగేశ్వరరావు, యూత్ కమిటీ సభ్యులు విజయ్, డొక్కా సురేష్, వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో స్టంట్ల సాయంతో చికిత్స

+ సంక్లిష్టమైన కరోనరీ ఇంటర్వెన్షనల్ విధానంలో రక్తనాళాల్లో అడ్డంకులు తొలగింపు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో మూడు సంక్లిష్టమైన కరోనరీ ఇంటర్వెన్షనల్ ప్రొసీజర్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ అజ్బర్ జమాన్ తెలిపారు. రక్తనాళాల్లో అడ్డంకులు, తీవ్రమైన కాల్షియఫైడ్ (కాల్షియం పెరగటం)పెరిగిన కేసులు..కష్టతరమైన అబ్నార్మల్ కేసులను..అలాగే బిఫర్కేషన్ రుగ్మతతో కూడిన కేసులను గుంటూరులో ఉన్న కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో ఉన్న ఆధునిక పరికరాల సహాయంతో ఈ మూడు కేసులకు సంబంధించి స్టంట్లతో విజయవంతం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. యూకే నుండి వచ్చిన కార్డియాలజిస్ట్ ఈ ఇంటర్వెన్షన్ల చికిత్సలో మార్గదర్శకత్వం అందించినట్లు డాక్టర్ అజ్బర్ జమాన్ వెల్లడించారు. ఇంట్రా కరోనరీ అల్ట్రాసౌండ్ (ఐవీయూఎస్), కొత్త కట్టింగ్ బెలూన్లు, మైక్రో-క్యాథెటర్లు, డ్రగ్-ఎల్యూషన్ బెలూన్ల సహాయంతో ఈ ఆధునిక పరికరాలు ఉపయోగించి శస్త్ర చికిత్స అవసరం లేకుండా సమర్థవంతమైన ఫలితాలు వచ్చినట్లు తెలిపారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ పి.నాగశ్రీ హరిత, కిమ్స్ శిఖరలో కార్డియాక్ సైన్సెస్ డైరెక్టర్ ఆధ్వర్యంలో డాక్టర్ శివప్రసాద్, కాథ్‌ల్యాబ్ డైరెక్టర్లు విజయవంతంగా చికిత్సలను పూర్తి చేశారన్నారు. డాక్టర్ హరిత మాట్లాడుతూ గత రోజుల్లో ఇలాంటి సమస్యలకు శస్త్ర చికిత్స కోసం పంపించాల్సిన అవసరం ఉండేదని. కానీ కొత్త సాంకేతికతలు, పద్ధతుల ఉనికితో అత్యంత తక్కువ ఆపరేషన్ అవసరం కలిగిన చికిత్సలు చేస్తున్నట్లు వెల్లడించారు.

మానసిక ధృడత్వం ఉండాలి

విశాలాంధ్ర - రొంపిచం ౖ: సమాజంలో రాణించాలంటే మానసిక ధృడత్వం కలిగియుండాలని సైకాలజిస్ట్ అండ్ కౌన్సిలర్ రావలి శాంతి వర్ధన్ అన్నారు. మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం విద్యార్థినీలకు "మెంటల్ హెల్త్ అండ్ కెరియర్ గైడెన్స్" పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాంతి వర్ధన్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యల పట్ల విద్యార్థినీలు పూర్తి అవగాహన కలిగి ఉంటేనే విద్యలో అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పై శ్రద్ధ వహించాలని అన్నారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. బాలికలు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.బాలశౌరీలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీ తీర్మానంపై హర్షం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి, ఆ మాట నిలబెట్టుకుంటున్న కూటమి ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అడపా మోహన్‌మాదిగ హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి మాదిగ జాతి అభ్యున్నతి కోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయని, ఎంతో త్యాగాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నారని వెల్లడించారు. సీఎం ఈ దిశలో గతం నుంచి ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉంటానని ఇచ్చిన మాటకు నేడు న్యాయం చేశారని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేయటానికి కారకులైన వారందరికీ ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలో కీలక భూమిక వహించిన వ్యక్తి చంద్రబాబునాయుడేనని తెలిపారు.

ఊయల తాడు బిగిసి బాలుడు మృతి

విశాలాంధ్ర - రెంటచింతల : ఊయల తాడు బిగిసి బాలుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన రెంటచింతలలో గురువారం ఉదయం 11 గంటలకు చోటుచేసుకుంది. స్థానిక ఆంజనేయస్వామి మాన్యంలో నివాసం ఉంటున్న సలిబిండ్ల రాజారెడ్డి కుమారుడు అద్విక్ రెడ్డి (10) ఫాతిమా స్కూల్‌లో ఐదో తరగతి చదువుకుంటున్నాడు. తల్లి నిర్మల రాణి వెంట స్కూల్‌కి నిత్యం వెళుతుండే బాలుడు గురువారం స్కూల్‌కి వెళ్లకపోవడంతో ఇంటి పైకప్పు ఉన్న ఊయల్లో గిరగిరా ఊగుతుండగా, ఊయలతాడు బిగిసి ఊపిరాడక్క మృతి చెందాడు. చిన్నారి మృతితో ఇంట విషాదం నెలకొంది. దంపతులకు అబ్బాయి అద్విక్ తో పాటు అశ్విక కూతురు ఉన్నారు.

పొగాకు బోర్డు ఈడీకి కాళహస్తి సత్యనారాయణ అభినందనలు

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడి)గా గురువారం బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి విశ్వశ్రీకి విశ్రాంత ఏపీఎస్, సత్య ఇన్వెస్టిగేషన్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్, పెదనంది పాడు విద్యా సంస్థల ఛైర్మన్ కాళహస్తి సత్యనారాయణ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పొగాకు బోర్డు కార్యాలయంలో విశ్వశ్రీని కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం కాళహస్తి సత్యనారాయణ మాట్లాడుతూ పొగాకు రైతులకు మేలు చేయాలని, అదేవిధంగా ఎగుమతులను ప్రోత్సహించాలని కోరారు.

అంగన్వాడీ యూనియన్ నూతనవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - తెనాలి : ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తెనాలి ప్రాజెక్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం జరిగింది. ప్రెసిడెంట్ విజ యలక్ష్మి, కార్యదర్శి ఎలిజెబెత్, వైస్ ప్రెసిడెంట్ రంగపుష్ప, ఆదిలక్ష్మి, కార్యదర్శులు పావని, నిర్మలా జ్యోతి, సునీత, కోశాధికారి రజియాబేగం, సభ్యులు వెంకటలక్ష్మి, రాధిక, భాగ్యలక్ష్మి, జరీనా, లావణ్య, రాజకుమారి, విజయలక్ష్మి, హసీనబేగం, కళాధరిలను ఎన్ను కున్నట్లు జిల్లా కార్యదర్శి కె.బి. ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమరశీల పోరాటాలకు సిఐటియు పెట్టింది పేరని, ఎందరో నాయకులు పోరాటాలు, త్యాగాలు చేసి కార్మికులకు, హక్కులు సాధించారని అన్నారు. లారీలు, జైళ్లు వారి పోరాటాలను ఆపలేకపోయాయని చెప్పారు. ఈ సమావేశంలో అంగన్వాడీ జిల్లా ప్రెసిడెంట్ ఎవిఎన్ కుమారి, సిఐటియు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

జార్ఖండ్ వాసి తాడేపల్లిలో ఆత్మహత్య

విశాలాంధ్ర-తాడేపల్లి : జార్ఖండ్‌కు చెందిన సులేమాన్ పర్తి (35) గురువారం ఉదయం కృష్ణ కెనాల్ జంక్షన్ సమీపంలోని అంజిరెడ్డి కాలనీకి వెళ్ళే దారిలో పొలంలో ఉన్న చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తాడేపల్లి ఎస్సై షేక్.ఖాజావలి తెలిపారు. మృతుడి జేబులో హౌరా సికింద్రాబాద్ రైల్వే టికెట్ ఉంది. జార్ఖండ్‌లోని దుమ్మిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇతను అడ్రస్ కోసం అక్కడ పోలీసులు సంప్రదించినట్లు ఎస్సై తెలిపారు. ఇప్పటివరకు అడ్రస్ ట్రేస్ కాలేదని చెప్పారు. మృతదేహాన్ని మంగళగిరి మార్చురికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఖాజావలి తెలిపారు.

తక్కువ శ్రమ - అధికాదాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : గ్రామ ఉద్యోగ వికాస్ యోజన ద్వారా తక్కువ శ్రమతో అధిక ఆదాయం పొందవచ్చని ఖాదీ గ్రామీణ పరిశ్రమల రాష్ట్ర సంచాలకులు డాక్టర్ ఎస్. గ్రీస్ చెప్పారు. వ్యవసాయ ఆధారిత ఆహార పరిశ్రమలు (ఆగ్రో బెస్ట్ ఫుడ్ ఇండస్ట్రీస్) అవగాహన సదస్సు నులకపేట చైతన్య తపోవనంలో గురువారం జరిగింది. మెరుగైన టూల్స్ ఎక్విప్‌మెంట్ ద్వారా బహుళ ప్రయోజనం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖల అధికారులు రమేష్, ఆనందకుమార్, ఆర్ఎల్‌మూర్తి, టీవీరావు, విజయరాయి పాల్గొన్నారు.

శ్రీ అమరేశ్వర స్వామి దేవస్థానం షాపులకు వేలం

విశాలాంధ్ర- అమరావతి : శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానంలోని షాపులను గురువారం వివిధ షాపుల లీజు హక్కునుకు బహిరంగ వేలం పాటలు దేవాదాయధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు. వేలంపాటలో పాల్గొని షాపులను దక్కించుకున్నారు. ఈసందర్భంగా ఇ.వొ.సునీల్. కుమార్ మాట్లాడుతూ షాపులవేలం ద్వారా రూ. 54,22,000 వచ్చాయన్నారు. గత సవంత్సరం రూ. 49,44,000 కంటె ఈసంవత్సరం రూ.4,78,000 ఆదాయం అధికంగా వచినట్లు తెలిపారు. బహిరంగ వేలం పాటలకు పర్యవేక్షణ అధికారిగా ఇ. సత్యనారాయణ రెడ్డి, కార్య నిర్వహణాధికారి, పెదకూరపాడు గ్రూప్ టెంపుల్స్ ప్రత్యేక బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

చీఫ్ విప్ జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్ర ప్రభుత్వం, వివిధ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న రాయితీ రుణాలను వినుకొండ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు పంపిణీ కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఈబీసీ కార్పొరేషన్‌ల ద్వారా పెద్దమొత్తంలో తిరిగి రుణాలు ఇస్తున్న విషయం అందరు గమనించాలని ఆయన కోరారు. పెట్టే యూనిట్‌ను బట్టి రూ. 2 లక్షలు, రూ. 3 లక్షలు, రూ. 5 లక్షల విభాగాల్లో రుణాలు అందించడంతో పాటు రాయితీ కూడా లభిస్తుందని తెలిపారు. గురువారం ఈ మేరకు విడుదల చేసిన ఒక ప్రకటనలో గొర్రెలు, మేకల యూనిట్లు, మినీ డెయిరీలు, బుట్టల అల్లకం, కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాలు ఇలా బీసీ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలకు సంబంధించి యూనిట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. బీఫార్మసీ అర్హతలు ఉన్నవారికి శిక్షణ ఇచ్చి గ్రామాల్లోనే జనరిక్ దుకాణాలు ఏర్పాటు చేసేలా యూనిట్లు అందిస్తున్నామన్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా ఎం.ఎస్.ఎం.ఈ గ్రూపులకు రుణాలతోపాటు కుట్టు మిషన్ శిక్షణ, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా కమ్మ, రెడ్డి, క్షత్రియ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన వారికి వివిధ స్వయం ఉపాధి పథకాలకు యూనిట్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్న చీఫ్ విప్ ఆసక్తి గల వారంతా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని మండలాలు, పట్టణాల్లోని సచివాలయాల్లో వాటికి సంబంధించి దరఖాస్తులు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 22వ తేదీ వరకే గడువు ఉందని ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు అర్హులైన యువత త్వరగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత కుల ధ్రువీకరణ పత్రాలతోపాటు ఆధార్, తెల్లరేషన్ కార్డుతో దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుదని 18 నుంచి 50ఏళ్ల వయసులోపు అర్హులని, సచివాలయాల్లో వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు.

హుండి పగలగొట్టిన దొంగలు

విశాలాంధ్ర - మాచర్ల : పాత మాచర్ల వీరాంజనేయస్వామి దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు హుండి పగులగొట్టిన సంఘటన బుధవారం అర్ధరాత్రి పట్టణంలో చోటుచేసుకొంది. అర్ధరాత్రి ఆలయంలోకి ప్రవేశించి, కానుకల హుండీని పగులగొట్టి హుండీలోని నగదును అపహరించటం తోపాటు, అక్కడే ఉన్న ఇనుపపెట్టెను పగులగొట్టడానికి ప్రయత్నించి విఫలమైయారు. గడ్డపార, కత్తిని అక్కడే వదిలిపెట్టినట్టు సమాచారం. తెల్లవారుజామున ఆలయాన్ని శుభ్రపరిచేందుకు వచ్చే సమయానికి హుండీ పగులగొట్టి ఉండటాన్ని గుర్తించి ఆలయ నిర్వాహకులకు విషయాన్ని తెలిపారు. దీని పై ఎటువంటి కేసు నమోదు చేయలేదు.

22న టెర్రస్, కిచెన్ గార్డెన్స్ నిర్వాహకులు, ప్రకృతి ప్రేమికులతో ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : పర్యావరణహిత, కాలుష్యరహిత నగరంగా గుంటూరు నగరాన్ని తీర్చిదిద్దు కోవడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, అందులో భాగంగా టెర్రస్, కిచెన్ గార్డెన్స్ నిర్వహకులు, ప్రకృతి ప్రేమి కులతో ఈ నెల 22న ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని, సమావేశానికి హాజరై సూచనలు, సలహాలు అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో కోరారు. నగరంలో ఇంటి వ్యర్ధాలతోనే రసాయనాలు లేని ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు పండించుకునే టెర్రస్, కిచెన్ గార్డెన్స్ నిర్వాహకులను జీఎంసీ తరుపున ప్రోత్సహిస్తామన్నారు. నగరంలో రసాయన రహిత ఆహార ఉత్పత్తులు పండించడంపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్గించేందుకు సూచనలు, సలహాలు అందించేందుకు శనివారం జీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగే సమావేశంలో పాల్గొనాలని టెర్రస్, కిచెన్ గార్డెన్ నిర్వాహకులు, ప్రోత్సహిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఏప్రిల్ 1 నుంచి గుంటూరు నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేధం అమలు చేయనున్నామని, అందులో భాగంగా వివిధ వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులకు అవగాహన సదస్సుని ఈ నెల 25న జీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశామని తెలిపారు.

శానిటేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర - తెనాలి : తెనాలి పట్టణంలో శానిటేషన్ పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న పరిశీలించారు. శానిటేషన్ వర్కర్స్‌కు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యతని అందుకు ప్రజలు సహరించాలని కోరారు. తడిచెత్త పొడి చెత్త మూడు బుట్టల విధానాన్ని తప్పనిసరిగా అందరూ పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. శానిటేషన్ వర్కర్స్ కూడా ఎప్పటికప్పుడు వీధులను, డ్రైనేజ్‌లను శుభ్రపరచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - తాడేపల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి గురువారం వారి కార్యాలయంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై ఆమోదం శుభపరిణామమని అన్నారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావ్ పూలమాలలు వేసి నివాళులర్పించి పాలాభిషేకం చేయడం జరిగింది. ఎన్నో సంవత్సరాల నుంచి ఎస్సీ రిజర్వేషన్ కోసం పోరాటం చేసిన మంద కృష్ణమాదిగకు ఎంతో రుణపడి ఉంటామని శ్రీదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో ఒప్పందం చారిత్రాత్మకం

విశాలాంధ్ర - గుంటూరు సిటీ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం చారిత్రాత్మకం అని, ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విజయ బాట పేదలు, విద్యార్థులు, రైతుల సంక్షేమానికి మార్గదర్శకం అని జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేద విద్యార్థులు చదువుకొని పైకి రావడానికి, పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఈ ఒప్పందం ఓమైలురాయిగా ఉంటుందని శివరామయ్య పేర్కొన్నారు.

టెండరు ప్రకటన

వరగాని గ్రామపంచాయితి కార్యాలయము

గుంటూరు జిల్లా మేడికొండూరు మండలము, వరగాని గ్రామపంచాయితికి 2025-2026 సం॥నకు గాను ఈ దిగువ చూపబడిన సామానులు మరియు టెండరు పోస్టులు గాను సీల్డు టెండర్లు గ్రాంపంచాయితి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే ది :**27-03-2025**వ తేదీ **ఉ॥గం॥11:00**ల వరకు స్వీకరించబడి అదే రోజు **సాయంత్రము 3:00** గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు దిగువ చూపబడిన ధరావత్తు చెల్లించవలయును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా లేదా మార్పు చేయుటకు పంచాయితి కార్యదర్శి గారికి పూర్తి అధికారము గలదు.

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1.	2025-2026సం॥నకు గాను ప్రజారోగ్య సామానులు, P.W.S సామానులు, ఎలెక్ట్రికల్ సామానులు, స్టేషనరీ సామానులు, ఆర్.ఒ.ప్లాంట్ సామానులు మరియు పారిశుద్య సిబ్బందికి యూనిఫాం, వగైరా సరఫరా చేయుటకు గాను	200.00 (ప్రతి సామానులకు గాను)
	2025-2026 సం॥నకు గాను గ్రాంపంచాయతి నందు పనిచేయుటకు గాను (అనగా ది:01-04-2025 నుండి 31-03-2026 వరకు), స్వీపర్ కం డ్రైన్ క్లీనర్ -2 , ఎలెక్ట్రీషియన్ -1 , మోటార్ ఆపరేటర్ -1, ఆర్.ఒ ప్లాంట్ ఆపరేటర్ -1 , క్లాప్ మిత్రా -1	100.00 (ప్రతి పోస్టునకుగాను)

ప్రదేశము: వరగాని
తేది: 20.03.2025

(సం॥) తోట శ్రీనివాసరావు
ఇన్‌చార్జ్ పంచాయితి కార్యదర్శి
వరగాని గ్రామపంచాయతి

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, 6/18 బ్రాడీపేట, డోర్.నెం.5-52-14/1 వాస్తవ్యులు లేటు మీసాల లక్ష్మినారాయణ గారి భార్య మీసాల అరుణ కుమారి గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,నాక్లయింటు భర్త గారైన లేటు మీసాల లక్ష్మి నారాయణ గారి ఆస్తి తాలూకు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ నెం.1083/2005, నెం.4397/1991 గుంటూరు జిల్లా రిజిస్ట్రార్ వారి ఆఫీసు ది.10-03-2025న ఫోటో స్టాట్ నిమిత్తం నాక్లయింటు ఇంటి నుండి బయలు దేరి రిజిస్ట్రారు వారి ఆఫీసు వద్దకు వెళ్ళి చూసుకొనగా కనిపించలేదు,ఎంత వెతికిననూ, అవి దొరికియుండలేదు. కావున ఎవరికైనా సదరు ఒరిజినల్ దస్తావేజులు దొరికిన యెడల నాకుగాని, నాక్లయింటుకు గాని అందజేయుగలరు.అట్లుగాక సదరుఒరిజినల్ దస్తావేజులు ఎవరైనా అన్యాక్రాంతము చేసిన నాక్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

డి.నారాయణ మూర్తి, అడ్వకేట్.
ఏ.టి.అగ్రహారం,గుంటూరు. సెల్:98493 11140

ప్రకటన

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్‌డివిజన్) వారి కోర్టులో

I.A. No. 1126 / 2018 in O.S. No. 74 / 2013

బిట్వీన్ :

ఆలా లక్ష్మీ సామ్రాజ్యం. ...పిటీషనర్/వాది

మరియు

కొనకండ్ల సుశీలమ్మ వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

1వ రెస్పాండెంట్స్/ప్రతివాది: కొనకండ్ల సుశీలమ్మ, W/o.వెంకటేశ్వర్లు, డోర్.నెం.16-146/5, పిడుగురాళ్ల టౌన్, పల్నాడు జిల్లా.

పై నెంబరు ఐ.ఏ.1126/2018 ఒ.యస్. 74/2013 పిటీషనర్/వాది పై నంబర్ దావాలోని శ్రీ కోర్టు వారు **ది.17.07.2018న** జారీచేసిన దావా డిస్మిస్ చేస్తూ ఇచ్చిన ఆర్డర్‌ను తొలగించి దావాను రెస్టోర్/పునరుద్ధరించ వలసిందిగా కోరుచూ వున్నందున 1వ రెస్పాండెంట్ / ప్రతివాది అయిన మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల **ది.21.03.2025న ఉ॥గం॥10.30ని.**లకు పైకోర్టులో మీరు స్వయంగా కాని లేక న్యాయవాది ద్వారా కాని హాజరై మీయొక్క అభ్యంతరములు తెలుపుకొనవలసింది. లేని యెడల పై కోర్టు వారు పైనంబరు పిటీషన్‌లో మీకు పరోక్షముగా తీర్మానించగలరని ఇందు మూలముగా పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన చేయడమైనది.

రెడ్డి సాంబశివ రావు, అడ్వకేట్
పిడుగురాళ్ళ

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

VASTU HOUSING FINANCE

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
నాగార్జున కోన (రుణగ్రహీత), కోన మహాలక్ష్మి (సహ-రుణగ్రహీత), జిడుగు సురేంద్ర (హామీదారు) HL0000000003481	11-ఫిబ్రవరి -25 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 10-ఫిబ్రవరి-25 నాటికి రూ. 1993575/-	ఆంధ్రప్రదేశ్, 522017. గుంటూరు జిల్లా. గుంటూరు ఉప-జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, ఏటుకూరు గ్రామం డి.నం.106/1లో ఎసి. 0-44 సెంట్లు, మరియు డి.నం.106/2లో ఎసి. 0-40 సెంట్లు. అవిచ్ఛిన్నంగా చేసిన ప్లాటు ఎసి.0-84 సెంట్లు. ఇందులో తూర్పు పక్కగా ఉన్న 261 చదరపు గజాలు. ఇందులో 120 చదరపు గజాల విస్తీర్ణం. హద్దులు: ఉత్తరం- అప్పిశెట్టి కోటేశ్వరరావు, దక్షిణం- అప్పిశెట్టి శివప్రసాద్, తూర్పు- ప్రతివాద ఆదిశేషమ్మ, పడమర- నిమ్మ విజయదుర్గ

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/ బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 21.03.2025
ప్రదేశము: గుంటూరు

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

విశాలాంధ్ర

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

– ఇద్దరు ఔట్‌సోర్సింగ్ వాల్వ్ ఆపరేటర్లు విధుల నుంచి తొలగింపు

విశాలాంధ్ర – గుంటూరు కలెక్టరేట్ : తాగునీటి సరఫరా అత్యంత ప్రధానమైన విధులని, అటువంటి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసంతరాయపురం రిజర్వాయర్‌లోని ఇద్దరు ఔట్‌సోర్సింగ్ వాల్వ్ ఆపరేటర్లను గురువారం విధుల నుంచి, ఆప్కాస్ నుంచి తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వసంతరాయపురం రిజర్వాయర్‌లో శ్యామ్‌ప్రసాద్, నారాయణలు తమకు కేటాయించిన తాగునీటి సరఫరా వాల్వ్ ఆపరేటింగ్ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారని స్థానిక ప్రజలు పలుమార్లు తమ దృష్టికి తెచ్చారన్నారు. సదరు అంశంపై డీఈఈతో ప్రాథమిక విచారణ చేయించగా ఇద్దరు వాల్వ్ ఆపరేటర్లు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారని నిర్ధారణ జరిగిందన్నారు. తక్షణం వాల్వ్ ఆపరేటర్లు శ్యామ్‌ప్రసాద్, నారాయణలను విధుల నుంచి, తొలగించామన్నారు. ఇప్పటికే రిజర్వాయర్ నుంచి నీటిని తరలించే ట్యాంకర్ల అవకతవకలపై బీఆర్ స్టేడియం రిజర్వాయర్ ఆపరేటర్‌ను బదిలీ చేశామని చెప్పారు.

పరస్పర నిందారోపణలు .. వైసీపీ కౌన్సిలర్ల వాకౌట్

వాడివేడిగా మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర – చిలకలూరి పేట : కొనసాగిన వాదనలు, పరస్పర నిందారోపణలు, వైసీపీ కౌన్సిలర్ల వాకౌట్, అధికారులపై ప్రశ్న అస్త్రాలతో మున్సిపల్ సమావేశం వాడివేడిగా కొనసా గింది. గురువారం మున్సిపల్ సాధారణ సమావేశం చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో జరిగింది.

అక్రమణలపై దద్దరిల్లిన సభ...

ఎజెండా చదవడం పూర్తి కాగానే టీడీపీ పక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు నరసరావుపేట రోడ్డులో ఉన్న మాజీ మంత్రి విడదల రజిని నివాస నిర్మాణంలో డ్రైన్ డైవర్షన్ మార్చి నిర్మించారని, ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని పలు మార్లు ప్రస్తావించినా టౌన్ ప్లానింగ్ అధికారుల్లో చలనం లేదని విమర్శించారు. నరసరావుపేటలో రోడ్డులో ఓ దాబా నిర్మాణం మొత్తం అక్రమించి కట్టారని, దానిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ సభ్యురాలు ప్రస్తావించారు. ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారిని సమాధానం చెబుతుండగానే మున్సిపల్ చైర్మన్, వైసీపీకి చెందిన వలేటి లక్ష్మీనారాయణ, యూసుఫ్ అలీలు మంత్రి నివాసం పై చర్యలు తీసుకొనే ముందు పట్టణంలో ఉన్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై కొంత సేపు టీడీపీ, వైసీపీ కౌన్సిల్ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. నాలుగు సంవత్సరాల నుంచి తాను ప్రస్తావిస్తున్నా తమ వార్డులో ఉన్న సమస్య పరిష్కారం చేయడంలో మున్సిపల్ చైర్మన్, అధికారులు విఫలమయ్యారని, తాను ఎస్టీ కనుకనే వివక్ష చూపుతున్నారని వైసీపీకి చెందిన కోట్యా నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వార్డు పరిధిలో 15 సెంట్ల రిజర్వ్ స్థలాన్ని కొంతమంది ఆక్రమించారని వెల్లడించారు. ఈ అంశంపై మున్సిపల్ చైర్మన్ రఫానికి, కోట్యానాయక్‌కు మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ దశలో మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు కల్పించుకొని ఈ స్థలం విషయంలో తాము అక్రమించుకున్న వారితో మాట్లాడామని, ఖాళీ చేయడానికి ప్రయత్నించగా ఆత్మహత్య యత్నం చేశారని వెల్లడించారు. నివేశన స్థలాలు ఇచ్చే క్రమంలో వాకికి స్థలం చూపి ఖాళీ చేపిస్తామని వెల్లడించారు.

పేరు మార్పు విషయంలో వైసీపీ కౌన్సిలర్ల వాకౌట్...

ఎజెండాలో పేర్కొన్న 30 అంశం పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు సెంటర్‌లో కోటప్పకొండకు వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన స్వాగత ద్వారానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేరు పెట్టాలన్న అంశాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. ఈ అంశంపై మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు వివరణ ఇస్తూ ద్వారంలో ఉన్న త్రికోటేశ్వరస్వామి ద్వారం అనే పేరును తొలగించటం లేదని, కూడి వైపున మాత్రమే ప్రత్తిపాటి పుల్లారావు పేరును చేర్చటానికి ఎజెండాలో పొందుపరిచారని వెల్లడించారు. ఈ అంశంపై కౌన్సిల్ హాలు బయట వైసీపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ కోటప్పకొండ వెళ్లే భక్తులకు మాజీ మంత్రి విడదల రజిని అనేక సౌకర్యాలు కల్పించారని, ఆర్చీ నిర్మాణానికి సొంత నిధులు కేటాయించారని అందుకే ఆమె పేరుతో ఆర్చీ నిర్మాణం చేశారని వెల్లడించారు. అయితే టీడీపీ సభ్యులు కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ మాజీ మంత్రి పేరును తొలగించాలని చూస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు.

తెలంగాణలో ఉద్యోగం చేస్తున్న

హోంగార్డ్స్‌ను స్వరాష్ట్రానికి తీసుకురావాలి

– టీడీ జనార్ధన్‌కు ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుభాని వినతి

విశాలాంధ్ర – మంగళగిరి : తెలంగాణలో హోంగార్డ్ ఉద్యోగం చేస్తూ ఆంధ్రప్రదేశ్ స్థానికతకు చెందిన వారిని స్వరాష్ట్రానికి తీసుకురావాలని కోరుతూ ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుభాని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్‌ను గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా ప్రభుత్వం లోని అన్ని శాఖల ఉద్యోగులను స్వరాష్ట్రానికి పంపడం జరిగిందని, ఒక్క హోంగార్డ్స్ మాత్రమే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు తెలంగాణలో, తెలంగాణకు చెందిన వారు ఆంధ్రప్రదేశ్‌లో ఉండిపోవడంతో వారి కుటుంబ సభ్యులతో కూడా సమయం గడపలేని పరిస్థితి ఉన్నందున వారు ఆవేదన చెందుతున్నారని సుభాని తెలిపారు. పెద్ద వయసులో ఉన్న వారి తల్లిదండ్రులు చూసే దిక్కు లేక మానసికంగా ఆందోళన చెందుతున్నారని అన్నారు. తెలంగాణలో చదువుతున్న వారి పిల్లలు కూడా స్థానికతను కోల్పోయే అవకాశం ఉందని ఉన్నారు. ఈ విషయాలు టీడీ జనార్ధన్‌కు వివరించగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపాయింట్‌మెంట్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

స్వచ్ఛ తాడేపల్లి

విశాలాంధ్ర – తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి పట్టణంలోని మూడో వార్డులో గురువారం స్వచ్ఛ తాడేపల్లి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. రోడ్లను శుభ్రం చేశారు. చెత్తను ఎక్కడ పెడితే అక్కడ పడవేయరాదని సూచించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, సెక్రెటరీ దివ్య కుమారి, ఏఈ కుమారి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సుస్మిత, సానిటరీ ఇన్స్పెక్టర్ ఆర్ ఇందు, టీడీపీ నాయకులు ఎం.సత్యనారాయణ, వల్లభనేని వెంకట్రావు, గొర్ల వేణుగోపాల్ రెడ్డి, ఏ.మురళి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర – మాచర్ల : మున్సిపల్ ఆప్కాస్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామంటూ ఎన్నికల ముందు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు అబ్రహం లింకన్ డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కొమెరా వీరాస్వామి భవన్‌లో గురువారం జరిగిన అఖిలపక్ష సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ 20 ఏళ్లుగా కొద్దిపాటి జీతంతో పుర ప్రజలకు సేవలందిస్తున్న మున్సిపల్ ఆప్కాస్ కార్మికులను ఉద్యోగాల నుండి అకారణంగా తొలగించటం బాధాకరమన్నారు. పలువురు కార్మికులు నాటి వైసిపి పెద్దల ఇళ్లలో అప్పుడు పని చేశారనే నెపంతో ఇప్పుడు వారి పొట్ట గొట్టడం సరికాదన్నారు. దీంతో ఆ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. నాడు చిన్న కాన్వెంట్

ఎదురు అఖిలపక్షం నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామంటూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఇచ్చిన హామీని వారు గుర్తు చేశారు. అనంతరం పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయానికి సంబంధం లేని వ్యక్తులకు మున్సిపల్ కార్మికులుగా పేర్లు నమోదు చేసి అధికారులు లక్షలాది రూపాయలు వారికి కట్టబెట్టి ప్రజల సొమ్మును దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. నిజాయితీగా పని చేసిన కార్మికులపై ఆంక్షలు విధించి, విధులకు రావొద్దంటూ హుకుం జారీ చేయడంలో అర్థం లేదన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికుల పట్ల సానుకూలంగా వ్యవహరించి విధుల్లోకి తీసుకోవాలని వారు కోరారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేయక తప్పదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంసిపిఐయు నాయకులు మాచవరపు నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు నర్రా రంగస్వామి, మాచర్ల కుమార్, బిఎస్ పి నాయకులు గుండాల సైదులు, గురజాల అప్పారావు, ఏఐటీయూసీ నాయకులు మిద్దెపోగు బాబురావు, ఎస్ఎండి భాషా మేస్త్రీ, విష్ణు మొలకల అప్పారావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధిపై డ్రోన్ నిఘా

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : నగరాభివృద్ధిపై ప్రత్యేక పర్యవేక్షణకు డ్రోన్ విధానాన్ని శుక్రవారం నుంచి అమలు చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గురు వారం డ్రోన్‌లను కమిషనర్ స్వయంగా ఆపరేట్ చేసి పలు ప్రాంతాలలోని పారిశుధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో డ్రోన్ల ద్వారా వివిధ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగంగా కార్యాలయం నుంచే నగరంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను, అనధికార కట్టడాలను, తాగు నీటి సరఫరా పైపు లైన్ల లీకులను, నగరపాలక సంస్థ వాహనాలను క్షేత్ర స్థాయిలో తనిఖీకి ఈ డ్రోన్ల విధానం ద్వారా సులభతరం అవుతుందన్నారు. తొలుతగా ఒక డ్రోన్‌ను నగరపాలక సంస్థ కొనుగోలు చేసిందని, త్వరలో ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ విభాగాలకు ప్రత్యేకంగా మూడు డ్రోన్లను నగరపాలక సంస్థ తరపున అందుబాటులోకి తెస్తామని అన్నారు. నగరంలో డ్రోన్ వినియోగానికి పోలీసు శాఖ అనుమతుల కోసం లేఖ పం పామన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది పనితీరును కూడా మెరుగుదల చేసేలా డ్రోన్ ఉపయోగపడనున్నాయని తెలిపారు.

వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ

విశాలాంధ్ర – తెనాలి : రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం వారు చేస్తున్న సమాజ సేవాకార్యక్రమంలో భాగంగా గురువారం తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి మాట్లాడుతూ క్లబ్ అందిస్తున్న సేవలను అభినందించారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు, వయోవృద్ధులకు, వివిధ కేసుల పేషెంట్లకు ఉపయోగపడే విధంగా వీల్ చైర్స్‌ని అందించామన్నారు.

నాసిరకం మొక్కజొన్న విత్తనాలతో నష్టపోయాం

శ్రీనగర్ రైతుల ఆవేదన

విశాలాంధ్ర – దాచేపల్లి : నాసిరకం మొక్కజొన్న విత్తనాలతో తీవ్రంగా నష్టపోయామని గ్రామీణ మండలంలోని శ్రీనగర్ గ్రామ రైతులు వాపోయారు. బాధిత రైతులు గుంటక కోటిరెడ్డి, సాంబయ్య, ఉప్పు రాఘవరెడ్డి తదితరులు గురువారం మీడియాకు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఒక కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలను ఊర్లో కొంతమంది రైతులు దాదాపు 200 ఎకరాల్లో వేశారు. పంట చివరి దశకు చేరుకున్నా కూడా కంకుల్లో విత్తనాలు కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని విధాలుగా పంట బాగుంటే ఎకరాకు 40 క్వింటాళ్ళ దిగుబడి వస్తుందన్నారు. కానీ ఈ నాసిరకం విత్తనాల మూలంగా ఎకరాకు 10 క్వింటాళ్ళ దిగుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. నాసిరకం విత్తనాలతో ఎకరాకు రూ 50 వేలకు పైగా నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

సాంకేతికతతో విద్య వ్యవస్థలో సమూల మార్పులు

విశాలాంధ్ర–మంగళగిరి : ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆధునిక సాంకేతికతను జోడించి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావచ్చని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు. వర్సిటీ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో బహుళ క్రియాత్మక పదార్థాలలో ఉద్భవిస్తున్న పోకడలు, పురోగతులు అంశంపై రెండు రోజుల యూజీసీ జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె.గంగాధరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న పరిశోధనలు సమాజానికి ప్రయోజనకరంగా మారాలని తెలిపారు.

తిరుమల దర్శనం అవకాశాలు కల్పిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉదయాస్తమాన సేవలను దర్శించుకునే అవకాశాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ నగర శాఖ విజయవాడ వాసులకు కల్పించింది. ఈనెల 22 ,23 తేదీలలో బందర్ రోడ్డు బృందావన్ కాలనీలోని ఏ కన్వెన్షన్ సెంటర్లో ఈ మహత్తర కార్యక్రమాన్ని సంకల్పించినట్లు క్లబ్ అధ్యక్షుడు గుడిపాటి కిషోర్ తెలిపారు. తమ క్లబ్ నిర్వహించే సామాజిక సేవలో భాగంగా శ్రీవారి ఉదయాస్తమాన సేవలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. తిరుమల శ్రీవారి సన్నిధిలో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ప్రతి సేవను కన్నులారా వీక్షించాలని ప్రతిభక్తుడు ఉవ్విళ్లూరుతుంటారు. సాక్షాత్తు తిరుమలలో జరిగే విధంగా శ్రీవారి సేవలను రోటరీ క్లబ్ మిడ్ టౌన్ విజయవాడ వాసులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను క్లబ్ ప్రతినిధులు బందర్ రోడ్ లోని హోటల్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు గుడిపాటి కిషోర్, చైర్మన్ శ్రీనివాస్ బాలాజీ, కన్వీనర్ యడ్ల పార్థసారథి, క్లబ్ సెక్రటరీ బి సుందర్ రెడ్డి మాట్లాడుతూ తిరుమలలో జరిగే విధంగా శ్రీ వారి ఉదయాస్తమాన సేవలు ఈనెల 22 ,23 తేదీలలో నిర్వహిస్తున్నామన్నారు. 23 శనివారం ఉదయం ఆరు గంటల నుండి సుప్రభాత సేవ కొలువు, తోమాల సేవ సహస్ర నామార్చన ,నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పసుపు కొట్టడం, అష్టోత్తర శతకలశాభిషేకం, సాయంత్రం శ్రీవారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాత్రి 9 గంటల ఏకాంత సేవతో తొలిరోజు కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. 23వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ కొలువు దోమల సేవ సహస్రనామార్చన నిర్వహిస్తామని 10 గంటలకు తిరుప్పా వడ సేవ ఉంటుందన్నారు ఉదయం 10 గంటలకు శ్రీవారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు శ్రీవారి పుష్ప యాగం సందర్భంగా వివిధ రకాల పుష్పాలతో శోభాయాత్ర నిర్వహిస్తామని సాయంత్రం 6 గంటలకు పుష్ప యాగం రాత్రి 9 గంటలకు ఏకాంత సేవతో కార్యక్రమాలు ముగుస్తాయని వివరించారు. భక్తులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సేవలు వీక్షించి తరించాలని కోరారు. విలేకరుల సమావేశం లో క్లబ్ ప్రతినిధులు కాసుల బ్రహ్మం, సంపత్, వనమా గణేష్, చారుగుండ్ల రమేష్, నంబూరు జీవన్, నూలు కృష్ణారావు, తొండెపు ఉదయ్, గుర్రం రంజిత్, కొల్లిపర రాజేష్ తదితరులు పాల్గొన్నారు

ఐక్యూ సీజీఓ కోసం దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ: యువ గేమర్లకు ఇది గోల్డెన్ చాన్స్ అని చెప్పవచ్చు. హై-పర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ 2025 సంవత్సరానికి తన చీఫ్ గేమింగ్ ఆఫీసర్ (సీజీఓ) కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మర్యా మాట్లాడుతూ యువ గేమర్లకు ఇది గొప్ప అవకాశం అన్నారు. ఈ అవకాశం పొందాలంటే గేమింగ్ పై అభిరుచి, 25 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఈ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ బాధ్యతలలో ప్రధానంగా ఐక్యూ కొత్త స్మార్ట్‌ఫోన్ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, బ్రాండ్ ఈస్పోర్ట్ వ్యూహాన్ని నడిపించడం, భారతదేశంలోని టాప్ ఈస్పోర్ట్స్ గేమర్లతో చురుకుగా వ్యవహరించడం ఉన్నాయన్నారు. ఈ రోల్ ద్వారా సీజీఓ ఐక్యూ తాజా ఉత్పత్తులకు యాక్సెస్ పొందే అవకాశం ఉంటుందన్నారు.యువ గేమింగ్ అభిమానులు ఐక్యూ అధికారిక వెబ్‌సైట్ ఐక్యూ.కామ్ ద్వారా మార్చి 30, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మన కోసం మనం ట్రస్టుకు విరాళం

విశాలాంధ్ర-చల్లపల్లి : స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధన కోసం అభివృద్ధి, సుందరీకరణ పనులను చేస్తున్న మన కోసం మనం ట్రస్టు ప్రవాస భారతీయులు దాసరి అనుదీప్ లక్ష రూపాయలు విరాళంగా అందచేశారు. స్వచ్ఛ చల్లపల్లి సారధి డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ సోదరుడు చిన్నాజీ కుమారుడైన అనుదీప్ తన పుట్టినరోజు సందర్భంగా ఈ విరాళాన్ని కాలిఫోర్నియా నుంచి పంపారు. విరాళం అందించిన అనుదీపకు స్వచ్ఛ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

ఐ గాట్ కర్మయోగి భారత్ శిక్షణ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో గురువారం ఉదయం ఐ గాట్ కర్మయోగి భారత్ శిక్షణ కార్యక్రమంపై వర్చువల్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ఉద్యోగులందరూ ఈ నెల 26వ తేదీ లోగా కర్మయోగి భారత్ ఆన్లైన్ శిక్షణ పూర్తి చేసుకుని ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిఎఫ్ఎంఎస్ గుర్తింపు సంఖ్య కలిగిన ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ఆన్లైన్ ద్వారా వారి సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలనే ఉద్దేశ్యం తో కర్మయోగి భారత్ ధ్రువీకరణ పత్రం పొందాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. సీనియర్ అధికారులు మాత్రమే కర్మయోగి శిక్షణ పొందారని, ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన సేవలందించేందుకు ఉద్యోగులందరూ శిక్షణ పొందాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. ప్రతి జిల్లా ప్రత్యేక అధికారి శ్రద్ధ వహించి వారి పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరి చేత ఈ నెల 26వ తేదీలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణలో మూడు కోర్సులు ఉంటాయని, ఒకటి హార్ట్ ఇన్ గవర్నెన్స్, రెండవది కోడ్ ఆఫ్ కాంట్రాక్ట్ ఫర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్, మూడవది ఓరియంటేషన్ మాడ్యూల్ ఆన్ మిషన్ లైఫ్ కోర్సులు ఉన్నాయన్నారు. ఈ మూడు కోర్సులకు సంబంధించిన 3 వీడియోలు మొదట నుండి చివరి వరకు చూసిన తర్వాత వారు అడిగే ప్రశ్నలకు సమాధానం సరిగా చెప్పిన యెడల ఒక ధ్రువీకరణ పత్రం విడుదలవుతుందన్నారు. ఒక్కొక్క వీడియో 20 నిమిషాల పాటు ఉంటుందన్నారు ప్రతి ఒక్క ఉద్యోగి తొలుత ఐ గాట్ కర్మయోగి భారత్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని, అందులో సీఎఫ్ఎంఎస్ ఐడితో అనుసంధానమైన సెల్ నెంబర్తో లాగిన్ ఐ పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ విషయమై సీఎం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సమీక్షిస్తున్నారని అందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కే. చంద్రశేఖర రావు, రాష్ట్ర ప్లానింగ్ సొసైటీ సీనియర్ సలహాదారు వెంకటేశ్వర స్వామి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ నెల 21 మార్చ్ నుండి 26వరకు అమెజాన్ లైవ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అగ్రశ్రేణి బ్రాండ్లకు చెందిన స్మార్ట్‌ఫోన్లు, భారీ ఉపకరణాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలివిజన్ల విస్తృత శ్రేణి పై సాటిలేని డీల్ మరియు ఆఫర్లు లభిస్తాయి. హెడ్ఫోన్లు, టెలివిజన్లు, ఇంకా మరెన్నింటినో ఎక్స్ ప్లోర్ చేయగలుగుతారు. అంతేకాక, ఈ నెల కస్టమర్లు, నో కాస్ట ఈయంఐ, తక్షణ బ్యాంక్ డిసౌంట్లు, ఎక్స్చేంజ్ బోనస్లు, ఇంకా మరెన్నో రకాల అందుబాటులో ఉన్న ఆప్షన్లతో తమ టెక్ గేమును అప్గ్రేడ్ చేసుకోగలుగుతారు. మీరు టెక్ పట్ల ఆసక్తి ఉన్నవారైనా లేక ఒక పర్ఫెక్ట్ అప్గ్రేడ్ కోసం వెదుకుతున్నవారైనా సరే, సామ్సంగ్, జెబియల్, బోట్ లెనోవో, వన్ ప్లస్, 1000, గోప్, ఎల్ జీ, సోనీ, ఇంకా మరెన్నో రకాల బ్రాండ్లకు చెందిన, మీరు మెచ్చిన గాడ్జెట్లను స్వంతం చేసుకోండి. ఈ అవకాశాన్ని చేజార్చుకోకండి, 26 మార్చ్ 2025 వరకే లైవ్.

భారతదేశంలో అత్యంత చర్చనీయాంశమైన మద్యంగా అవతరిస్తున్న ఐకానిక్ వైట్ విస్కీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో 3వ అతిపెద్ద స్పిరిట్ కంపెనీ ఐకానిక్ వైట్ ఇంటర్నేషనల్ గ్రెయిన్ విస్కీ తయారీదారు అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్(ఏబిడి), తన ప్రధాన బ్రాండ్ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లు తెలిపి, ప్రపంచవ్యాప్తంగా అత్యంత-వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్లలో ఒకటిగా తన స్థానాన్ని బలపరచుకుంది. ఐకానిక్ వైట్ విస్కీ ప్రవేశపెట్టబడినప్పుడు తూర్పు, ఉత్తర భారతంలో ఎఫ్?వై22-23లో 302 లక్షల కేసుల అమ్మకాలనురికార్డ్ చేసింది. ఎఫ్?వై23-24లో అమ్మకాలు 22.7 లక్షల కేసులకు పెరిగాయి. దీనితో డ్రింక్స్ ఇంటర్నేషనల్స్ మిలియనీర్స్ క్లబ్రిపోర్ట్ 2024 ప్రకారం దీనికి 2023 కొరకు ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన స్పిరిట్స్ బ్రాండ్ గా గుర్తింపు పొందింది.

అక్రమ పొగాకు వాణిజ్యాన్ని నిర్మూలించేందుకు తన నిబద్ధతను పునరుద్ఘాటించిన పీఎంఐ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) అక్రమ సిగరెట్లను అడ్డుకోవడం' అనే అంశంపై ఇటీవల జరిగిన సదస్సులో, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ అక్రమ వాణిజ్య నివారణ ఆసియా పసిఫిక్ అధిపతి రోడ్నీ వాన్ డూరెన్, ఏసియన్ ప్రాంతంలో పొగాకు బ్లాక్ మార్కెట్‌ను ఎదుర్కొనేందుకు సీమాంతర సహకారాన్ని, చట్టాలను కఠినంగా అమలు చేయవలసిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. గత ఏడాది, ఏసియన్ ప్రాంతంలోని ప్రభుత్వాలు, సంబంధిత ఏజెన్సీలు సిగరెట్ బ్లాక్ మార్కెట్‌ను ఎదుర్కొనేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ పొగాకు నియంత్రణపై ముసాయిదా సమావేశం భారతదేశాన్ని రవాణా కేంద్రంగా, అక్రమ పొగాకు వాణిజ్యానికి కీలక గమ్యస్థానంగా గుర్తించింది. అక్రమ సిగరెట్లు పోర్టులు, విమానాశ్రయాలు, భూ సరిహద్దుల ద్వారా భారతదేశంలోకి అక్రమంగా రవాణా చేయబడతాయని నిఘా నివేదికలు సూచిస్తున్నాయి.

సామ్‌సంగ్ ఏఐ టీవీలపై అద్భుతమైన ఆఫర్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, గుడిపడ్వా, ఉగాదిని వేడుక జరుపుకోవడానికి తమ ప్రత్యేకమైన ఫెస్టివ్ క్యాంపెయిన్‌ను ప్రీమియం ఏఐ పెద్ద స్క్రీన్ టీవీలపై ప్రారంభించింది. ఈ టీవీల్లో నియో క్యూఎల్ఈడీ 8కె, నియో క్యూఎల్ఈడీ 4కె, క్యూఎల్ఈడీ. క్రిస్టల్ 4కె యుహెచ్డి టీవీ మోడళ్లు ఉన్నాయి. మార్చి 5 నుండి మార్చి 31 జరిగే ఈ ప్రచారం వినియోగదారులకు వారి గృహ వినోద అనుభవాన్ని ఆధునీకరించటానికి సాటిలేని ఆఫర్‌లను అందిస్తుంది.

భీమవరంలో హెచ్‌ఏపీ డైలీ అవుట్‌లెట్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హట్సన్ ఆగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్, భారతదేశపు ప్రముఖ ప్రైవేట్ రంగం డైరీ కంపెనీ భీమవరంలో 4000వ హెచ్‌ఏపీ డైలీ అవుట్లెట్ ను ప్రారంభించింది. వినియోగదారులకు నేరుగా ఉన్నతమైన నాణ్యత, తాజా డైరీ ఉత్పత్తులను అందచేయడంలో కంపెనీ వారి నిబద్ధతను ఈ ముఖ్యమైన విజయం సూచిస్తోంది. హెచ్‌ఏపీ డైలీ ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్ కంపెనీ యొక్క రీటైల్ విస్తరణ వ్యూహంలో భాగంగా ఉంది. అరుణ్ ఐస్ క్రీమ్‌లు, ఆరోక్య, హానెబర్ సహావిస్తృత శ్రేణి బ్రాండ్స్‌ను అందిస్తుంది. ఈ స్టోర్స్ ఐస్ క్రీమ్‌లు, తాజాపాలు, పెరుగు, మజ్జిక, పనీర్, యోగర్ట్, చాకొలెట్స్, జ్యూసెస్, వెన్న ఇంకా ఎన్నింటినో విక్రయిస్తుంది. ప్రత్యక్ష వినియోగదారు సేల్ మాత్రమే కాకుండా, తమకు సమీపంలో ఉన్నరీటైల్ అవుట్‌లెట్స్‌కు కూడా సరఫరా చేస్తాయి.

రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి తప్పనిసరిగా తీసుకోవాల్సిన ఆహారాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఉత్తమ ఆకృతిలో ఉండటానికి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరమని న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి తెలిపారు. రోజువారీ భోజనంలో బాదం, కాలానుగుణ పండ్లు, కూరగాయలు వంటి సహజ ఆహారాలను చేర్చుకోవడం వల్ల శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడే ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. సీజనల్ ఫ్లూ, అనారోగ్యాల నుండి రక్షించడంలో బాదం, సిట్రస్ పండ్లు, వెల్లుల్లి, ఆకుకూరలు సహాయపడతాయని షీలా కృష్ణస్వామి పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం, క్రమం తప్పకుండా బాదం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. ఆహారంలో బాదంను చేర్చుకోవడం ఆరోగ్యంగా ఉండటానికి సరళమైన, ప్రభావవంతమైన మార్గంగా ఉంది.